
RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 342 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com
గురువారం 04, మే 2023
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## వసంత విహార్‌లో బిఆర్ఎస్ కార్యాలయం

- నేడు ప్రారంభించనున్న సిఎం కెసిఆర్
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి వేముల

న్యూఢిల్లీ,మే3(ప్రజా మంటలు) : దేశ రాజధాని ఢిల్లీలోని వసంత్ విహార్‌లో నిర్మిస్తున్న బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ ప్రారంభానికి సిద్ధం అయింది. రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ ఈనెల 4వ తేదీన గురువారం

మిగతా... 2లో



# ప్రథమ పౌరురాలిగా... నాకే అవమానమా..!?

- ప్రభుత్వ కార్యక్రమానికే ఆహ్వానం పంపరా
- ఎందరో దేశాధినేతాలను కలవ వచ్చు..కానీ కెసిఆర్‌ను కలవలేం
- జి20 సన్నాహక సదస్సులో గవర్నర్ తమిళసై



హైదరాబాద్,మే3 (ప్రజా మంటలు) : తెలంగాణ రాష్ట్ర ప్రథమ పౌరురాలిగా ఉన్న తనను ప్రభుత్వం కొత్త సచివాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానించలేదని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ విమర్శలు గుప్పించారు. దేశాల అధినేతలను మనం కలవచ్చు.. కానీ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని మాత్రం కలవలేమని విమర్శించారు. గచ్చిబౌలి రాడిసన్ హోటల్‌లో నిర్వహించిన జీ 20 సన్నాహక సదస్సుల్లో భాగంగా సీ20 సమావేశానికి తమిళిసై ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ ప్రోటోకాల్ తీరుపై విమర్శలు గుప్పించారు. ప్రగతి భవన్, రాజ్ భవన్ దూరంగా ఉంటున్నాయని గవర్నర్ తమిళిసై మండిపడ్డారు. భారతదేశం అన్ని రంగాల్లోని సమస్యలకు పరిష్కారం చూపిస్తోందన్నారు. కేవలం మాటల్లో చెప్పడం కాదని, అన్ని చేతల్లో చేసి చూపిస్తున్నామని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో మనం ప్రపంచాన్ని లీడ్ చేస్తున్నామని పేర్కొన్నారు. నంబర్ వన్ ఎకనామిక్ పవర్‌గా ఇండియా మారుతోందని ఉద్ఘాటించారు. జీ20 ద్వారా ప్రపంచానికి ఇండియా లీడర్‌గా నిలుస్తుందన్నారు. కానీ.. కొంతమంది కేవలం మాట్లాడుతారే తప్ప, పని చేయరంటూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి చురకలం టించారు. స్వామి వివేకానంద ఏం చెప్పారో.. ఇప్పుడు అవన్నీ మోడి చేస్తున్నారని తెలిపారు. కోవిడ్ టైంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచామని గుర్తు చేశారు. ఇండియాలో కొవిడ్‌తో 45లక్షల మంది చనిపోతారని ఇతర దేశాలయన్నాయని.. కానీ అన్ని దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చి మనం వారిని కాపాడామని అన్నారు. అయితే.. కొందరు చేసే పనిని మాత్రం వ్యతిరేకిస్తుంటారని కౌంటర్లు వేశారు. కొవిడ్ టైంలో తెలంగాణలో డాక్టర్లు కూడా వైరస్ బారిన పడ్డారని, తానూ గాంధీ ఆసుపత్రికి వెళ్లి చూశానని తమిళిసై చెప్పారు. ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో మనం ఎన్నో సాధించామని అన్నారు. కేవలం ప్రేమతోనే మనమంతా కొవిడ్ నుంచి ధైర్యంగా కోలుకోగలిగామన్నారు. అందరం ప్రజల కోసమే ఉన్నామని, అందుకు తగ్గట్టు పని చేయాలని సూచించారు. అభివృద్ధి అంటే కేవలం ఒక్క ఫ్యామిలీ కోసం కాదని, అందరూ డెవలప్ అవ్వాలని అన్నారు. నాయకులు, అధికారులు, రాజ్ భవన్, అందరూ కూడా ప్రజల కోసమే ఉన్నామని వివరించారు. సెక్రటేరియట్ ప్రారంభోత్సవానికి గవర్నర్ రాలేదని.. అభివృద్ధికి అడ్డం పడుతున్నారని మంత్రి జగదీశ్వర్ రెడ్డి మంగళవారం ఆరోపించారు. ఈ ఆరోపణలపై మంగళవారమే రాజ్ భవన్ ఓ ప్రత్యేక నోట్ విడుదల చేసింది. ప్రభుత్వం నుంచి అసలు రాజ్ భవన్ కు ఆహ్వానమే అందలేదని స్పష్టం చేసింది. ఇవాళ నేరుగా గవర్నర్ అదే విమర్శలు చేశారు. అయితే తాము ఆహ్వానం పంపామని మంత్ర జగదీష్ రెడ్డి కానీ.. ప్రభుత్వం కానీ ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. రాష్ట్రంలో అత్యున్నత రాజ్యాంగ పదవికి ఇవ్వాల్సిన గౌరవ మర్యాదలు ప్రభుత్వం ఇవ్వడం లేదని రాజ్‌భవన్ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పుడు ఇదే అంశంపై గవర్నర్, ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ ప్రారంభానికి తనకు ఆహ్వానం రాలేదని తెలిపారు. రాష్ట్ర ప్రథమ పౌరురాలిగా ప్రభుత్వం ఎప్పుడూ ప్రొటోకాల్ పాటించలేదని తప్పుబట్టారు. తాను తెలంగాణకు సేవ చేయడానికే వచ్చానని, రాజకీయాలు చేయడానికి కాదని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి తనపై వ్యతిరేక వైఖరి ప్రదర్శిస్తోందని తమిళిసై విమర్శించారు.

మిగతా... 2లో



## తెలంగాణలో పెట్టుబడులకు సానుకూలం

- స్వీడన్ కంపెనీలకు అత్యుత్తమ గమ్యస్థానం
- స్వీడన్ రాయబారి జాన్ తెస్లెఫ్‌తో మంత్రి కెటిఆర్

హైదరాబాద్,మే3(ప్రజా మంటలు) : భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే స్వీడన్ కంపెనీలకు తెలంగాణ అత్యుత్తమ గమ్యస్థానం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టే స్వీడన్ కంపెనీలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. భారత్‌లోని స్వీడన్ రాయబారి జాన్ తెస్లెఫ్ ఆధ్వర్యంలో ఆ దేశ వ్యాపార, వాణిజ్య ప్రతినిధులు, పలు కంపెనీల అధిపతులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి కేటీఆర్ సమావేశం అయ్యారు.భారత్‌లోని స్వీడన్ రాయబారి జాన్ తెస్లెఫ్ ఆధ్వర్యంలో ఆ దేశ వ్యాపార, వాణిజ్య ప్రతినిధులు, పలు కంపెనీల అధిపతులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి కేటీఆర్ సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక విధానాలు, ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని వారికి కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాల గురించి చెప్పారు. ముఖ్యంగా టెక్నాలజీ, తయారీ రంగాల్లో స్వీడన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఈ దిశగా భారత దేశంలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తిగా ఉన్న కంపెనీలను తెలంగాణకు ఆహ్వానించారు. స్వీడన్ రాయబారి ప్రతినిధి బృందంలో భాగంగా వచ్చిన ఆ దేశానికి చెందిన కంపెనీల ప్రతినిధులు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా పారిశ్రామిక అనుకూల ప్రభుత్వ విధానాలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎనిమిదేండ్ల కాలంలో హైదరాబాద్ నగరం రూపురేఖలు సంపూర్ణంగా మార్చేలా తీసుకువచ్చిన మౌలిక వసతుల కల్పన అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఉన్న వ్యాపార అనుకూల వాతావరణంతో

మిగతా... 2లో



## అభివృద్ధి అంటే కాంగ్రెస్‌కు గిట్టదు

- సమాజం ప్రశాంతంగా ఉన్నా ఓర్వదు
- విభజించు పాలించు అన్న ధోరణి దానిది
- అభివీద్ధి మాత్రమే బిజెపికి అవసరమైన పని
- కర్నాటక ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

బెంగళూరు,మే3(ప్రజా మంటలు) : సమాజంలో ప్రశాంతత ఉంటే, కాంగ్రెస్ ప్రశాంతంగా కూర్చోదని ప్రధాని మోడీ అన్నారు. దేశం అభివృద్ధి చెందుతూ, ప్రగతిపథంలో పయనిస్తూ ఉంటే కాంగ్రెస్ సహించదని తెలిపారు. ఆ పార్టీ రాజకీయాలు కేవలం 'విభజించు, పాలించు' సూత్రంపైనే ఆధారపడ్డాయన్నారు. కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో విజయం కోసం హోరా హోరీ పోరు జరుగుతోంది. బీజేపీ విజయం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజోరుగా ప్రచారం చేస్తున్నారు. బుధవారం ఆయన మూడబిద్రిలో

## విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, వర్క్ బుక్స్



- ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే
- రాష్ట్రంలోని 24 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం
- విద్యాశాఖపై సమీక్షలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడి

హైదరాబాద్,మే3(ప్రజా మంటలు) :రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచితంగా వర్క్ బుక్స్, నోట్ బుక్స్ అందజేయనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు వర్క్బ బుక్స్‌ను, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు నోటు పుస్తకాలను ఉచితంగా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధికి సీఎం కే చంద్రశేఖర్ రావు తీసుకున్న గొప్ప నిర్ణయం ఇదని మంత్రి పేర్కొన్నారు. సచివాలయంలోని తన కార్యాలయంలో విద్యాశాఖ పనితీరుపై మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకున్న ఉచిత పుస్తకాల నిర్ణయంతో రాష్ట్రంలోని 24 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. వర్క్ బుక్స్‌ను, నోట్ బుక్స్‌ను పాఠశాల ప్రారంభమయ్యే నాటికి అందజేసేలా చర్యలు చేపట్టాలని




## రైతులు చస్తుంటే.. ఢిల్లీ యాత్రలా?

- వారిని ఆదుకుంటామని చెబితే సరిపోతుందా
- పంటనష్టపోయిన రైతులకు ఊరడింపు ఏదీ
- అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బండి

రాజన్నసిరిసిల్ల,మే3(ప్రజా మంటలు) : రాష్ట్రంలో అకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు చస్తుంటే, వారిని ఆదుకోకుండా సీఎం కేసీఆర్ ఢిల్లీకి ఎందుకు పోతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రశ్నించారు. రైతలును ఆదుకునే ప్రయత్నాలు చేయడం లేదన్నారు.

మిగతా... 2లో

## ప్రజానాడి




## మళ్లీ పెరిగిన కరోనా కేసులు

### 3,720 కొత్త కరోనా కేసులు నమోదు

న్యూఢిల్లీ,మే3(ప్రజా మంటలు) : కరోనా కేసులు మళ్లీ పెరిగాయి. గడిచిన 24గంటల్లోనే 3,720 కొత్త కరోనా కేసులు, 20 మరణాలు నమోదయ్యాయి. దీంతో ప్రస్తుతం కరోనా క్రియాశీల కేసుల సంఖ్య 40,177కు చేరుకుందని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇప్పటివరకు కొవిడ్ తో చనిపోయిన వారి సంఖ్య 5,31,584కు చేరిందని ప్రకటించింది.దేశంలో కొవిడ్ కేసుల సంఖ్య 4.49 కోట్లకు చేరుకుంది. కరోనా రికవరీ రేటు 98.73 శాతంగా నమోదైందని మంత్రిత్వ శాఖ తెలిపింది. వ్యాధి నుండి కోలుకున్న వారి సంఖ్య 4,43,84,955 కు చేరింది. దీంతో కేసు మరణాల రేటు 1.18 శాతంగా నమోదైంది. మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ ప్రకారం, దేశవ్యాప్తంగా అక్షుఎఆ-19 వ్యాక్సినేషన్ డ్రైవ్ కింద భారతదేశంలో ఇప్పటివరకు 220.66 కోట్ల డోస్‌ల వ్యాక్సిన్‌లు అందించారు.



## తడిసిన ధాన్యానికి మద్దతు ధర



- రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు
- వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన హరీష్ రావు
- సిద్దిపేట-షోలాపూర్ బస్ సర్వీస్ ప్రారంభం

సిద్దిపేట,మే3(ప్రజా మంటలు) : వరి పంట వేసిన రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దని, వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చారు. తడిసిన వరి ధాన్యాన్ని కనీస మద్దతు ధరకే కొంటామని మంత్రి స్పష్టం చేశారు. సిద్దిపేట కాటన్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు రైతుల అనుమానాలను నివృత్తి చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు తడిసిన ధాన్యాన్ని తప్పకుండా కొంటామని స్పష్టం చేశారు. ఈ విషయంలో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం రూ. 10 వేలు అందిస్తామన్నారు. ఏప్రిల్, మే నెలల్లో భారీ వర్షాలు కురియడంతో పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టోయారు. దీంతో మార్చి నెలలో వరిసాగు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు గానూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల్లో రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.

# అభివృద్ధి అంటే కాంగ్రెస్‌కు గిట్టదు

**మొదటిపేజీ తరువాయి..**
ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, కాంగ్రెస్‌పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రమాదకర వైఖరికి సాక్ష్యంగా కర్ణాటక నిలుస్తుందని చెప్పారు. ఢిల్లీలోని 'షాహీ' కుటుంబానికి సేవ చేయడం కోసం నెంబర్ వన్ ఏటీఎంగా కర్ణాటకను తయారు చేసుకోవాలని కాంగ్రెస్ కోరుకుంటోందన్నారు. అయితే బీజేపీ మాత్రం కర్ణాటకను అభివృద్ధి చేయాలని కోరుకుంటోందని చెప్పారు. అభివృద్ధికి సంబంధించిన అన్ని రంగాల్లోనూ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉండాలని బీజేపీ కోరుకుంటోందన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాలని బీజేపీ కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆధునిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి, మాన్యుఫ్యాక్చరింగ్ సూపర్ పవర్‌గా తీర్చిదిద్దాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. కానీ కాంగ్రెస్ మాత్రం రిటైర్‌మెంట్ పేరుతో ఓట్లు అడుగుతోందన్నారు. బీజేపీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను రద్దు చేయాలని కోరుకుంటోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన కాలంలో కర్ణాటక అస్థిరంగా ఉండేదన్నారు. ఆ పార్టీకి ఎస్‌డీపీఐ మద్దతిస్తోందన్నారు. మన దేశ సైన్యాన్ని ఆ పార్టీ దూషిస్తోందని, అగౌరవపరుస్తోందని చెప్పారు. దేశ వ్యతిరేక శక్తులతో ఆ పార్టీ చేతులు కలుపుతోందని చెప్పారు. ఇదిలావుండగా, మోదీ ఈ సభలో తన ప్రసంగాన్ని భారత్ మాతా కీ జై, బజరంగ్‌బలి కీ జై అనే నినాదాలతో ప్రారంభించారు.

శాంతి, సద్భావనల సందేశాన్ని ఇచ్చే అందరు మఠాధిపతులు, తీర్థంకరులు, సాధు, సంతులకు భక్తిపూర్వకంగా నమస్కరిస్తు న్నానని చెప్పారు. నేడు మనం 'అందరితో కలిసి, అందరి అభివృద్ధి' అనే మంత్రంతో ముందుకు వెళ్తున్నామని, దీనికి సాధు, సంతుల ప్రేరణ ఉందని చెప్పారు. కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రస్తావించారు. కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాని నిషేధించిందని, దీనికి స్పందనగా కాంగ్రెస్ బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని చెప్తోందని మండిపడ్డారు. సిగ్గుమాలినతనానికి ఉన్న హద్దులన్నిటినీ దాటుకుని కాంగ్రెస్ నడుస్తోందన్నారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందన్నారు.

# బండి సంజయ్‌వి అడ్డగోలు మాటలు



**పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించడం లేదు**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్**

**హైదరాబాద్,మే3(ప్రజా మంటలు) :** రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మండిపడ్డారు. ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా మాట్లాడే భాష ఇదేనా? అని ఆయన ప్రశ్నించారు. చెత్త ఆరోపణలు చేస్తున్నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కేసీఆర్‌ప్రభుత్వం 24 గంటల విద్యుత్, రైతు బీమా, రైతు బంధు ఇస్తున్నారని పేర్కొన్నారు. అకాల వర్షాలకు పంట నష్ట పోయిన రైతులకి 10 వేల రూపాయలు సీఎం ప్రకటించారని చెప్పారు. కేంద్రం నుంచి బండి సంజయ్ ఎంత తీసుకు వస్తారు? అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు వాట్సప్ యూనివర్సిటీలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రైతుల దగ్గరికి వెళ్లి మోసపు మాటలు చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. కర్ణాటకలో బీజేపీ పని అయిపోయిందన్నారు. కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేలు 40 శాతం కమిషన్లు తీసుకున్నారని ఆరోపించారు. వ్యక్తి గత విమర్శలు మీరు చేస్తే తాము వంద చేస్తామని హెచ్చరించారు. ఎంపీ అరవింద్ చేసింది ఏమీ లేదు.. అడ్డగోలు మాటలు తప్ప అని విమర్శించారు. బీజేపీ మోసాన్ని ప్రతి నియోజక వర్గంలో ప్రజలకు వివరిస్తామని తెలిపారు. బండి సంజయ్ తెలివి మోకాళ్ళలో ఉందని విమర్శించారు. ఆయన్ను పిచ్చి ఆసుపత్రిలో వేయాలని విమర్శించారు.



# వచ్చే ఏడాది సమ్మక్కసారలమ్మ జాతర

**ఫిబ్రవరి 21 నుంచి 23 వరకు గద్దెలపై వనదేవతలు**

**ములుగు,మే3(ప్రజా మంటలు) :**మేడారంలో సమ్మక్క, సారాలమ్మ మహా జాతర తేదీలను అక్కడి పూజారుల సంఘం ప్రకటించింది. 2024 ఫిబ్రవరి 14న మాఘ శుద్ధ పంచమి బుధవారం రోజున మండ మెలగడం, గుడి శుద్ధీకరణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఫిబ్రవరి 21న బుధవారం సాయంత్రం కూడా గుడి మెలగడం ఉంటుంది. అదేరోజు సాయంత్రం ఆరు గంటలకు శ్రీ సారాలమ్మ దేవత, గోవిందరాజు దేవుడు, పగిడిద్ద రాజు దేవుడు, వారివారి గ్దదెల మీదకు చేరుకుంటారు. త్రయోదశి గురువారం నాడు ఉదయం 8 గంటలకు వనదేవరలు గద్దె మీదకు వస్తారు. శ్రీ సమ్మక్క దేవత అదేరోజు సాయంత్రం 6 గంటలకు గద్దె మీదకు చేరుకుంటుంది. ఫిబ్రవరి 23న మాఘ శుద్ధ చతుర్దశి శుక్రవారంనాడు శ్రీ సమ్మక్క సారాలమ్మ దేవతలకు, శ్రీ గోవిందరాజులు, శ్రీ పగిడిద్ద రాజులు దేవుళ్లకు భక్తులు మొక్కులు చెల్లిస్తారు. ఫిబ్రవరి 24న మాఘ శుద్ధ పౌర్ణమి శనివారం నాడు శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలు, శ్రీ గోవిందరాజులు, శ్రీ పగిడిద్ద రాజులు దేవుళ్లు వనప్రవేశం చేస్తారు. ఇక ఫిబ్రవరి 28న మాఘ శుద్ధ బహుళ పంచమి బుధవారం రోజున తిరుగువారం పండుగ నిర్వహిస్తారు. దాంతో సమ్మక్క సారలమ్మ జాతర ముగిస్తుంది.

# రాష్ట్రంలో 56 లక్షల ఎకరాల్లో వరి సాగు

**సాగునీటి రంగానికి ప్రాధాన్యంతో పెరిగిన దిగుబడి**
**వేములవాడ రాజన్నను దర్శించుకున్న ఇంద్రకరణ్**

**వేములవాడ,మే3(ప్రజా మంటలు) :** సీఎం కేసీఆర్ సాగునీటి రంగానికి ప్రాధాన్యమివ్వడంతో మండు టెండల్లో కూడా చెరువులు కుంటలు నీటితో నిండి కళకళలాడుతున్నాయని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. దేశంలోనే అత్యధికంగా రాష్ట్రంలో 56 లక్షల ఎకరాల్లో వరి వారికి ఆలయ అర్చకులు వేదా శీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపల మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. నూతన సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంక్షేమానికి సంబంధించి తొలి సంతకం చేశానని చెప్పారు. తర్వాత మొదటగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించు



సాగు జరగడమే దీనికి నిదర్శనమని తెలిపారు. భారీగా ధాన్యం పండిందని, అనేక చోట్ల ఇంకా కోతలు పూర్తి కాలేదన్నారు. దీంతో అకాల వర్షాలకు కొన్నిచోట్ల పంటలు దెబ్బతిన్నాయిన అన్నారు. వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు ప్రముఖ శైవాలయం వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామివారిని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దర్శించుకు న్నారు. సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అద్దాల మండపంలో కున్నానని తెలిపారు. నేడు వేములవాడ రాజన్నను దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పేదల దేవుడు వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని వెల్లడించారు. దాదాపు ఇప్పటికే రూ. 100 కోట్లు వెచ్చించి భూసేకరణ, ఇతరత్రా అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లామన్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు పాలకమండలి నియమించామని తెలిపారు. మరో ఐదారు ఆలయాల అభివృద్ధి, పున రుద్ధరణలో భాగంగా పాలకమండలి వెయ్యలేదు, ముఖ్యమంత్రితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

## నిబంధనల మేరకే ఓఆర్ఆర్ టెండర్లు
**- కమిషనర్ అర్వింద్ కుమార్**

**హైదరాబాద్,మే3(ప్రజా మంటలు) :** నేషనల్ హైవే ఆఫ్ ఇండియా రూల్స్ ప్రకారమే ఓఅర్ ఆర్ టెండర్లను జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ అరవింద్ కుమార్ తెలిపారు. ఓ ఆర్ ఆర్ బిడ్డింగ్ అంతర్జాతీయ స్థాయిలో జరిగిందన్నారు. టోల్ ఫ్రీ రూల్స్ 2008 ప్రకారమే టోల్ చాజర్గస్ వసూళ్లు చేస్తున్నట్లు తెలిపారు. 30 ఏళ్ల పాటు ఓ ఆర్ ఎవరికి అప్పగిస్తామో వాళ్లదే పూర్తి బాధ్యత అని చెప్పారు. కేబినెట్ ఆమోదం తరువాతే ప్రభుత్వం అంతర్జాతీయ టెండర్లను ఆహ్వానించిందన్నారు. ఓ ఆర్ ఆర్ బిడ్డింగ్ అంతర్జాతీయ స్థాయిలో జరిగిందని, ఎవరైనా బిడ్డింగ్ వెసుకోవచ్చన్నారు. ప్రైవేట్ వ్యక్తులు ఇష్టమొచ్చినట్లు టోల్ వసూలు చేస్తున్నారనడం సరికాదన్నారు.



# రైతులు చస్తుంటే.. ఢిల్లీ యాత్రలా?

**మొదటిపేజీ తరువాయి..**
పదివేల సాయం అంటూ ప్రకటించి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలోని ఎల్లారెడ్డిపేటలో అకాల వర్షాలతో దెబ్బతిన్న వరి పంటను బండి తదితరులు పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైతులను కదిలిస్తే కన్నీళ్లే వస్తున్నాయన్నారు. పిడికెడు వడ్లు మిగిలే పరిస్థితి లేదన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించకుండా తమకు వచ్చిన సమాచారాన్ని ప్రభుత్వానికి పంపుతున్నారన్నారు. కర్షకులను ఆదుకోవడానికి రూ.150 కోట్లు విడుదల చేస్తామని చెప్పిన ఇంతవరకు దాని ఊసే లేదని విమర్శించారు. రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ నంబర్ వన్గా ఉందని బండి సంజయ్ అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా కొనుగోళ్లు ఇంకా ప్రారంభించలేదని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతులకు ఇబ్బంది కలుగుతోందన్న ఆయన.. కౌలు రైతులు ఏడుస్తున్నా రని, వారిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. 8ఏళ్లలో ఒక్క రైతును ఆదుకోలేదని అన్నారు. కర్షకులు పడుతున్న కష్టాలను డైవర్ట్ చేయడానికి సచివాలయం ప్రారంభోత్సవం అని హడావుడి చేస్తున్నారని ఆరోపించారు. ఫసల్ భీమా ఎందుకు అమలు చేయడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. సబ్సిడీ, ఫ్రీ యూరియా, రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మరిచారని అన్నారు. తడిసిన ధాన్యంతో సహా ప్రతి గింజను ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేశారు. గత 8 ఏళ్లలో కేంద్రం ఇచ్చిన రూ.3వేల కోట్లు ఏం చేశారో చెప్పాలని కోరారు. కర్నాటకలో ఎన్నికలు జరిగితే... మహారాష్ట్రలో ప్రచారం చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు వస్తే పాకిస్తాన్ లో ప్రచారం చేస్తారా? అంటూ బండి వ్యంగ్యస్త్రాలు సంధించారు.

# లిక్కర్ స్కామ్‌లో ఇడి దూకుడు

**మరోమారు ఆడిటర్ బుచ్చిబాబుకు నోటీసులు**

**న్యూఢిల్లీ,మే3(ప్రజా మంటలు) :** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబుకు మరోసారి నోటీసులు పంపింది. దీంతో ఢిల్లీలోని ఈడీ కార్యలయానికి బుచ్చిబాబు వెళ్లారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈడీ అధికారులు బుచ్చిబాబును మరోమారు ప్రశ్నించే అవకాశం ఉంది. కాగా ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ అయిన బుచ్చిబాబు .. సీబీఐ స్పెషల్ కోర్టు బెయిల్ పై బయటకు వచ్చారు. ఈ కేసులో సౌత్ గ్రూప్ తరపున బుచ్చిబాబు కీలక పాత్ర పోషించారని కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనపై అభియోగాలు మోపాయి. దీంతో ఈ కేసులో బుచ్చిబాబును ఈడీ, సీబీఐ అధికారులు వేర్వేరుగా విచారించారు.

# శరద్ పవార్ బాటలో జితేంద్ర అవధ్

**పార్టీ ప్రధానకార్యదర్శి పదవికి రాజీనామా**

**ముంబై,మే3(ప్రజా మంటలు) :** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపీ)కి మరో బిగ్ షాక్ తగిలింది. శరద్ పవార్ బాటలోనే పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి అవధ్ రాజీనామా చేశారు. ఇప్పటికే పార్టీ అధ్యక్ష పదవికి శరద్ పవార్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి సంచలనం సృష్టించారు. ఇప్పుడు ఆ పార్టీకి చెందిన మరో కీలక నేత తన పదవికి రాజీనామా చేశారు. తాజాగా ఎన్సీపీ ప్రధాన కార్యదర్శి పదవికి జితేంద్ర అవద్ రాజీనామా చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. తన పదవికి రాజీనామా చేశానని, రాజీనామా లేఖను శరద్ పవార్‌కు పంపించానని జితేంద్ర అవద్ ట్విట్టర్ ద్వారా ప్రకటించారు.



తనతోపాటు పలువురు ఆఫీస్ బేరర్లు కూడా రాజీనామా చేసినట్లు జితేంద్ర అవద్ ట్వీట్ చేశారు. శరద్ పవార్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు జితేంద్ర అవద్ తెలిపారు. శరద్ పవార్ తన రాజీనామాను ఉపసంహరించుకోవాలని జితేంద్ర అవద్ ఇప్పటికే కోరారు. ఆయనప్పటికీ శరద్ పవార్ ఇంకా తన రాజీనామాను ఉపసంహరించు కోలేదు. దీంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి జితేంద్ర అవద్ కూడా రాజీనామా చేశారు. మరోవైపు ఎన్సీపీ అధినేత శరద్ పవార్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో ఎన్సీపీ కార్యకర్తలు నిరసనలు చేపడుతున్నారు.. ఆయన తీసుకున్న నిర్ణయాన్ని దేశ వ్యాప్తంగా కార్యకర్తలు ఏకీభవించడం లేదు. శరద్ పవార్ తన మనసు మార్చుకుని నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అందులో భాగంగా ముంబైలోని వైబీ చవాన్ సెంటర్‌లో రోడ్లపై బైఠాయించి ఎన్సీపీ కార్యకర్తలు నిరసన చేపట్టారు.

## ప్రథమ పౌరురాలిగా...
# నాకే అవమానమా..!?

**మొదటిపేజీ తరువాయి..**
పక్కా ప్రభుత్వ, ప్రజా కార్యక్రమమైనా సర్కారు ప్రొటోకాల్ పాటించలేదు. రాష్ట్ర గవర్నర్‌ను ఆహ్వానించలేదు. కొన్ని మీడియా సంస్థలపైనా ఆంక్షలు విధించింది. ప్రతిపక్షాల నేతలకూ ప్రభుత్వం సరైన విధానంలో ఆహ్వానం పంపలేదు. ఇంటి గోడకు లేదా తలుపులకు కోర్టు నోటీసులు అంటించినట్లు.. ప్రతిపక్షాల నేతల ఇళ్ల ముందు ఆహ్వాన పత్రాలను పడేసి వెళ్లారన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో విపక్షాలు కొత్త సచివాలయ ప్రారంభ కార్యక్రమానికి హాజరు కాలేదు. ఇక గవర్నర్ తమిళిసైతో రాష్ట్ర ప్రభుత్వానికి సత్సంబంధాలు లేవు. గత కొంత కాలంగా ప్రభుత్వం తీసుకుంటున్న పలు నిర్ణయాలను గవర్నర్ వ్యతిరేకించారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులపైనా గవర్నర్, ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సచివాలయ ప్రారంభోత్సవానికి గవర్నర్ గైర్హాజరయ్యారు.

## వసంత విహార్‌లో
# బిఆర్ఎస్ కార్యాలయం

**మొదటిపేజీ తరువాయి..**
తెలంగాణ భవన్ ను ప్రారంభించనున్నారు. ఈ క్రమంలోనే సీఎం కేసీఆర్ ఢిల్లీకి రాన్నారు. సోమవారం సాయంత్రమే మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ దిల్లీకి వచ్చారు. అక్కడే ఉండి నిర్మాణ పనులను పరిశీలించారు. దిల్లీలో తెలంగాణ పదం పలకాడానికి, వినడానికి అవకాశాలు లేని పరిస్థితుల నుంచి అక్కడ బీఆర్ఎస్ సొంత కార్యాలయాన్ని నిర్మించుకునే స్థాయికి చేరుకోవడం చాలా సంతోషంగా ఉందని మంత్రి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. అలాగే కార్యాలయ ప్రారంభో త్సవం సందర్భంగా నిర్వహించే యాగం, హోమం, ఇతర పూజా కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. నిర్దేశిత గడువుకన్నా ముందే ఈ కార్యాలయ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. దీంతో దక్షిణాది రాజకీయ పార్టీల్లో అన్నాడీఎంకే తర్వాత ఢిల్లీలో కార్యాలయాన్ని స్థాపించుకున్న రెండో జాతీయ పార్టీగా బీఆర్ఎస్ రికార్డు సాధించింది. బీఆర్ఎస్ సెంట్రల్ ఆఫీస్ ఫ్రంట్ వ్యూను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. పార్టీ అధినేత కేసీఆర్ 14 ఫీట్ల కటౌట్ బోర్డు ఫొటో, తెలంగాణ మ్యాప్, తెలంగాణ తల్లి విగ్రహం, కాకతీయ కళాతోరణం, పార్టీ గుర్తు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. గతేడాది వసంత్ విహార్‌లో ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణానికి కేసీఆర్ భూమి పూజ చేశారు. గతేడాది సెప్టెంబర్ 2వ తేదీన మంత్రులు, ఎంపీల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. దక్షిణాదికి చెందిన పార్టీల్లో ఢిల్లీలో కార్యాలయం ఉన్న తొలి పార్టీ తమదేనని ః్ఖా చెబుతోంది. అంతే కాదు. దేశ రాజధానిలో 20 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ భవానాన్ని నిర్మించారు. లోయర్ గ్రౌండ్ ఎలోర్‌లో మీడియా హాల్, పర్మినెంట్ క్వార్టర్స్ ఏర్పాటు చేశారు. అలాగే గ్రౌండ్ ఎలోర్‌లో క్యాంటీన్, రిసెప్షన్ లాబీ, 4 జనరల్ సెక్రటరీ రూమ్స్ నిర్మించారు. ఫస్ట్ ఎలోర్ లో ప్రెసిడెంట్ చాంబర్, పేషీ, సీఎం కాన్ఫరెన్స్ హాల్, సెకండ్, థర్డ్ ఎలోర్ లో ప్రెసిడెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోసం 2 సూట్లు, పార్టీ ముఖ్యనేతల కోసం 18 రూమ్‌లను అద్భుతమైన డిజైన్లతో తీర్చిదిద్దారు. హైదరాబాద్‌లో తెలంగాణ భవన్ ఉన్నట్టుగానే... ఢిల్లీలోనూ అదే తరహాలో తెలంగాణ భవన్‌ను కట్టారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జాతీయ స్థాయిలో ప్రచారం చేసేందుకు ఈ తెలంగాణ భవన్‌ను వినియోగించుకోవాలని చూస్తోంది.

# తెలంగాణలో పెట్టుబడులకు సానుకూలం

మొదటిపేజీ తరువాయి..
మరిన్ని పెట్టుబడులను తెలంగాణకు రప్పించేందుకు ప్రయత్నం చేస్తానని మంత్రి కేటీఆర్‌కు స్వీడన్ రాయబారి జాన్ తెస్లెఫ్ హామీ ఇచ్చారు. భారతదేశంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చే కంపెనీల బృందంతో కలిసి పనిచేసేందుకు ఇన్వెస్ట్‌మెంట్ ఫెసిలిటేషన్ మెకానిజం పేరుతో తాము ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నామని ఇది స్వీడన్ వ్యాపార వాణిజ్య సంస్థలతో పాటు పలు కంపెనీలతోనూ కలిసి పని చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పెట్టుబడి అవకాశాల పైన తమ రాయబార కార్యాలయం నిరంతరం పరిశీలన చేస్తుందని స్వీడన్ కంపెనీలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నామని మంత్రి కేటీఆర్‌కు జాన్ తెస్లెఫ్ తెలిపారు.

# తడిసిన ధాన్యానికి మద్దతు ధర

**మొదటిపేజీ తరువాయి..**
ఎల్లప్పుడూ రైతులందరికీ కేసీఆర్ అండగా ఉంటారని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కనీస మద్దతు ధరకే తడిసిన వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశాలు చేసినట్లు మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇదిలావుంటే సిద్ధిపేట జిల్లా కేంద్రం నుంచి మహారాష్ట్రలోని సోలాపూర్‌కు ఆర్టీసీ సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. సిద్దిపేట బస్ డిపోలో రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు మూడు డీలక్స్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్ధిపేట నుంచి సికింద్రాబాద్, జహీరాబాద్, హుమ్నాబాద్, ఉమర్గా, నాల్‌దుర్గ్ మీదుగా సోలాపూర్ చేరుకుంటాయని తెలిపారు. సిద్ధిపేటలో ప్రతి రోజు ఉదయం 6 గంటలకు, సాయంత్రం 6:20 గంటలకు సోలాపూర్ వెళ్లే డీలక్స్ బస్సులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. సోలాపూర్ నుంచి ప్రతి రోజు ఉదయం 7:30 గంటలకు, సాయంత్రం 10 గంటలకు సిద్ధిపేటకు బయల్దేరుతాయన్నారు. సిద్దిపేట నుంచి గోండియా టౌన్‌కు కూడా త్వరలోనే ఆర్టీసీ బస్సులను నడుపుతామని హరీశ్‌రావు ప్రకటించారు. మరో పది రోజుల్లో సిద్దిపేట -హైదరాబాద్ మధ్య 10 డీలక్స్ సర్వీసులు అందుబాటులోకి వస్తాయని హరీశ్‌రావు తెలిపారు. ఈ బస్సులన్నీ సికింద్రాబాద్ మీదుగా తమ రాకపోకలు కొనసాగిస్తాయని అన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మరిన్ని బస్సులను పెంచుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వీ రోజా శర్మ, టీఎస్‌ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుదర్శన్, డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా
# నోట్‌బుక్స్, వర్క్ బుక్స్

**మొదటిపేజీ తరువాయి..**
అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రంలోని విద్యార్థులందరికీ బైలింగ్వల్ పాఠ్యపుస్తకాలను పాఠశాల పునః ప్రారంభమయ్యే నాటికి అందజేయాలని ఆదేశించారు. గత సంవత్సరం పాఠ్య పుస్తకాల పంపిణీ కోసం రూ.132 కోట్లు ఖర్చు చేయగా, రానున్న విద్యా సంవత్సరానికిగాను రూ.200 కోట్లు వెచ్చించి పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నామని మంత్రి తెలిపారు. దాదాపు రూ.150 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫామ్ ను పాఠశాల పునః ప్రారంభం నాటికి అందేజేసే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. జూన్ 12 నుంచి పాఠశాల పునః ప్రారంభమవుతున్నందున బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేసి అందులో స్థానిక శాసన సభ్యులను, ప్రజా ప్రతినిధులను భాగ్యస్వామ్యం చేయాలని మంత్రి సూచించారు. స్థానిక శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ, పాఠ్య పుస్తకాల పంపిణీ, యూనిఫామ్‌ల పంపిణీ చేపట్టాలని అధికారులకు మంత్రి సూచించారు. శాసనసభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాలలకు హాజరయ్యే సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆహ్వానించాలన్నారు. పాఠశాల పునః ప్రారంభం రోజున పాఠశాలల్లో పండగ వాతావరణం కల్పించాలని మంత్రి ఆదేశించారు. మన ఊరు-మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులను జూన్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని సూచించారు.

సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ పాఠశాల విద్య సంచాలకులు, శ్రీ దేవసేన తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సారథి జనగామ జిల్లా అధ్యక్షుడిగా గట్టగళ్ళ సంజీవ

**జనగామ మే 03 (ప్రజామంటలు):** తెలంగాణ సాంస్కృతిక సారథి జనగామ జిల్లా అధ్యక్షుడిగా గట్టగళ్ళ సంజీవ ను ఏకగ్రీవంగా బుధవారం జనగామలో






ఎన్నుకున్నారు. నూతన కమిటి కూర్పు ఇలా ఉంది. గౌరవాధ్యక్షులు బొమ్మెర రవి, పిన్నింటి రత్నం, గడిపి బాలయ్య, అధ్యక్షులు గట్టగళ్ళ సంజీవ, ఉపాధ్యక్షులు భానోత్ గణేష్, ప్రధాన కార్యదర్శులు, ముక్కెర సంపత్ కుమార్, పన్నీరు శ్రీనివాస్, సహాయక కార్యదర్శి భావన్లపల్లి చిరంజీవి, సంయుక్త కార్యదర్శి గేంటే హరిప్రసాద్, ప్రచార కార్యదర్శి జనగామ శంకర్, కోశాధికారి కామెడీ కనకరాజు, సలహాదారులు పెనుమల్ల సాంబయ్య, బిజ్జూరి చంద్రశేఖర్, మూడవత్ సంజీవులు నాయక్, మహిళా కార్యదర్శి సల్ల మమత, కార్యవర్గ సభ్యులు కారుపోతుల సోమయ్య, ఎడవెల్లి విజయ, తిప్పర్తి శ్రీనివాసులు, అనపర్తి స్వప్న, సల్ల చామంతి, చెదిరి పద్మ, రంజాన్ బి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కంటి వెలుగుకు మంచి స్పందన

**ఇబ్రహీంపట్నం మే 03 (ప్రజామంటలు):** మండలంలోని వర్ష కొండ గ్రామంలో బుధవారం నాటికి ఆరవ రోజు కంటి వెలుగు శిబిరం క్యాంపు కొనసాగుతోంది. ప్రతి ఒక్కరూ వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలి. ప్రజల నుండి మంచి స్పందన



ఉందని తెలిపారు. మంగళవారం వరకు కంటి పరీక్షలు 823 మందికి నిర్వహించడం జరిగింది. అందులో 185 మందికి రీడింగ్ గ్లాసెస్ అందజేయడం జరిగింది. 299 మందికి ప్రేస్క్రిప్షన్ గ్లాసెస్ కొరకు గుర్తించడం అయిందన్నారు. ఉప సర్పంచ్ మంగలి పెల్లి లక్ష్మణ్, డా. బి. రాజేందర్, హెచ్.ఈ. వెంకటేశం,ఏ ఎన్ యం లు విజయ కుమారి, సుప్రియ, ఆప్టోమెట్రిస్ట్ అభిషేక్, డిఇఓ మనీషా, ఆశాలు వినోద, సుప్రియ, వనిత, వసంత, పద్మ, ప్రమీల. విఓఏ లు అప్సర, రుక్సాన, లక్ష్మి, ఏడఎబల్యాటి త్రివేణి,పద్మ. ఉన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర, శ్రీ సీతా రామచంద్ర స్వామి ప్రతిష్ఠా మహోత్సవం

**జనగామ మే 03 (ప్రజామంటలు):** జనగామ వైశ్య భవన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర, శ్రీ సీతా రామచంద్ర స్వామి ప్రతిష్ఠా మహోత్సవ సందర్భంగా చివరి రోజు శ్రీశ్రీశ్రీ శ్రీమాన్ త్రిదండి అహోబిల



జీయర్ స్వామి చే యంత్ర,మూర్తి, ప్రాణ ప్రతిష్ట చేసి విగ్రహాలను ప్రతిష్ట చేసి అలంకారం, మహా పూర్ణాహుతి, కలాన్యాసములు, నేత్రోన్మీలనం, దిష్టి కుంభం పూజా చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, కార్యదర్శి బుద్ధ రమేష్,కోశాధికారి రామిని రాజేశ్వర్, పోకల జమున లింగయ్య, జైన రమేష్, బిజ్జాల నవీన్, తడకమళ్ళ నరసింహ రావు, పుల్లూరి శ్రీనివాస్, పజ్జూరి జయాహరి, లక్ష్మినర్సయ్య, కోకల మల్లేశం, సరాబు వీరన్న, తొడుపునూరి ప్రసాద్, యాంసాని శ్రీనివాస్, కాచం సురేష్, మంచన హరీష్ పాల్గొన్నారు.

## మల్లారంలో ఏడంత్రాల ఎల్లమ్మ బోనం

### ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

**భీమదేవరపల్లి మే 03 (ప్రజామంటలు):** మండలంలోని మల్లారం గ్రామంలో సోమవారం రేణుక ఎల్లమ్మ అమ్మవారి బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ, శాంతులతో సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో హుస్నాబాద్ నియోజకవర్గం అంతా సుభిక్షంగా ఉండేలా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సుందరమైన దేవాలయం ఆసియాలోనే అతి పెద్దది

- హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలో
- 11 ఎకరాలలో క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరం
- నేడు ప్రతిష్ఠించనున్న రెవ. డాక్టర్ సంగాల పాల్సన్ రాజు

అది ఒక సుందరమైన దేవాలయం. ఆత్మతో సత్యంతో ఆరాధించే మందిరం. ప్రభువు ఏర్పర్చుకున్న ప్రవక్తలు దివారాత్రులు కన్నీటి ఉపవాస ప్రార్థనలతో రక్షణ సువార్తను అందించే ప్రవిత్రమైన ఆలయం. విశ్వాసానికి నమ్మకానికి ప్రతీకలుగా ఆశ్చర్య, అద్భుత కార్యములు, స్వస్థతలు జరిగే పరిశుద్ధమైన స్థలం. కరుణామయని బోధలు వల్లెవేసే చక్కని ప్రార్థన మందిరం. అదే... క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరం. ఈ మందిరం ఆసియాలోనే అతిపెద్ద చర్చిగా భావిస్తున్నారు. వివరాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలో 11 ఎకరాలలో క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరం సర్వంగా సుందరంగా నిర్మించారు. 2016 జూన్ 11న మందిర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జెరూసలెం నుంచి మట్టి,అలివ్ అయిల్ పరిశుద్ధ గ్రంథంలో పేర్కొన్న రీతిలో వజ్రాలు, రాళ్లు పునాదిలో వేశారు. రెండంతస్తుల్లో విశాలమైన హాల్ నిర్మాణం చేశారు. మొత్తంగా 350 అడుగుల వెడల్పు, 350 అడుగుల ఎత్తుతో 1,50,000 చదరపు అడుగులలో సువిశాలంగా నిర్మించారు. దాదాపు 30 వేల మంది పై చిలుకూ విశ్వాసులు ఏకకాలంలో ఆరాధించే దివ్య తేజోమయ ప్రార్థన మందిరం.





**చర్చి ప్రత్యేకతలు:**

అల్యూమినియంతో చర్చి పైభాగంలో అమర్చిన గోపురం (డోమ్) అమెరికా నుంచి తెప్పించారు. సౌండ్ సిస్టం ఫ్రాన్స్ నుంచి నెక్సో నుండి కొనుగోలు చేశారు. లోపలి భాగంలో ఎలాంటి రీసౌండ్ రాకుండా సౌండ్‌ప్రూఫ్ మెటీరియల్ ఎర్పాటు చేశారు. విశ్వాసుల కోసం హెలికాప్టర్ పంకా మాదిరిగా భారీ ఫ్యాన్లు బిగించారు. ప్రార్థన మందిరం లోపల భాగంలో మార్బుల్స్ వియత్నాం నుంచి తెప్పించారు. హాలెండ్ టెక్నాలజీతో పిల్లర్ల నిర్మాణంలో చేపట్టారు.ఆలయం చుట్టూరా ఏసుక్రీస్తు పరిచర్య దృశ్యాలు అద్దాలపై చిత్రాలుగా ఆకర్షణీయంగా చిత్రీకరించారు. అత్యాధునికమైన పద్దతులలో ఎల్ఈడీ స్క్రీన్స్‌తో "యేసుక్రీస్తు అందరికి ప్రభువు" అనే వాక్యంతో ప్రత్యేక వేదిక (పులిపీఠం) ఎర్పాటు చేశారు. పకడ్బందీగా సీసీ కెమెరాలు అమర్చారు. మందిరంలో దేవదూతలు ను ఎర్పాటు చేశారు. మందిరం చూట్టూరా ఇంకుడు గుంతలను నిర్మించారు. పరిశుద్ధ గ్రంథంలో పేర్కొన తీరుగా ఆలివ్ తోటలో ఏసుక్రీస్తు ప్రార్థనలు చేసేవారు. అలాంటి ఆలివ్ చెట్లు మందిరం ముందు దర్శనమిస్తాయి. చుట్టూ దీప స్తంభాలు ఎర్పాటు చేశారు. చూడముచ్చటగా మనసులను ఆకట్టుకునే అద్భుతమైన కట్టడం. ఈ ప్రార్థనా మందిరం అంగరంగ వైభవంగా ముస్తాబై మే 4న బుధవారం ఉదయం 7 గంటలకు సోసైటీ ఆఫ్ క్రైస్ట్, క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్ ఫౌండర్, ప్రవచన, స్వస్థత వరములు కలిగిన ప్రవక్త రెవ. డాక్టర్ సంగాల పాల్సన్ రాజ్ స్వహస్తాలతో ప్రతిష్టితకు సిద్దమైంది. డాక్టర్ పాల్సన్ రాజు ఏడు సంవత్సరాలుగా ఎంతో ప్రయాసపడి మందిర నిర్మాణం దైవ దీవెనలతో ప్రార్థన బలంతో చేపట్టారు. వీరికి సహాయకారిగా సోసైటీ డైరెక్టర్, జతపనివారు రెవ. డాక్టర్. జయప్రకాశ్ గోపు తోడై చేయూతనిచ్చారు. విశ్వాసులు నిర్మాణంలో భాగస్వాములై స్వచ్ఛందంగా పనుల్లో పాలుపంచుకున్నారు.ఈ మందిరం తెలంగాణకే తలమానికంగా మారే అవకాశం ఉంది.

**దేవుని దర్శనంతో మందిర నిర్మాణం: రెవ.డాక్టర్ సంగాల పాల్సన్ రాజు**

1991లో క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరం ప్రారంబించాం.





గాలివాన దుమారానికి రేకుల షేడ్ లో ఇబ్బందికరంగా ఉందని ప్రభువుకు ప్రార్థన చేసినప్పుడు ప్రభువు దర్శనంలో నూతన మందిరాన్ని చూపించాడు. ఈ నేపథ్యంలో 2006లో పునాది రాయి వేశాం. పూర్తి కావడానికి ఏడు సంవత్సరాలు పట్టింది. సుందరమైన మందిరాన్ని నిర్మించిన దేవునికి కృతజ్ఞతలు. సహకరించినవారందరికి ధన్యవాదాలు...

**దేవుని దర్శనం పాల్సన్ రాజు ద్వారా నెరవేరింది: రెవ.డాక్టర్ జయప్రకాశ్ గోపు**

ఇతంటి గొప్ప మందిరం దేవుని దర్శనం ద్వారా రెవ.డాక్టర్ సంగాల పాల్సన్ రాజు నిర్మించబడినందుకు సంతోషంగా ఉంది. దేశ విదేశాల నుండి మందిరానికి అవసరమైన ముడిసరుకు ఉపయోగించాం. ఈ ప్రతిష్ఠ సందర్భంగా 7 రోజులు ప్రత్యేక ప్రార్థనలు కొనసాగుతాయి. సుదూర ప్రాంతాల నుండి విశ్వాసులు వేలాది సంఖ్యలో హాజరయ్యేవారికి భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశాం.

వ్యాసకర్త
గుడికందుల కృష్ణ
ప్రజామంటలు రిపోర్టర్
జనగామ జిల్లా

# కరీంనగర్ జిల్లలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక మండల కమిటీల నియమాకం

**చిగురుమామిడి మే 03 (ప్రజామంటలు):** తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ఆద్వర్యంలో వివిధ మండల కమిటీలను నియమించడం జరిగింది కరీంనగర్ రూరల్ మండలానికి అధ్యక్షుడిగా చెరుకు రమేష్, ప్రధాన కార్యదర్శిగా తంగళ్ళపల్లి గణేష్, కొత్తపల్లి మండలానికి రాచకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సింగిరాల వేణుగోపాల్, తిమ్మాపూర్ మండలానికి గడ్డం రాంచంద్రం, ప్రధాన కార్యదర్శిగా గడ్డం తిరుపతి, రామడుగు మండలానికి సముద్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల నారాయణ, వీణవంక మండలానికి నారాయణదస్ కార్తీక్, తూముల శ్రావణ్ లను ఈరోజు సంఘం కార్యాలయంలో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి నియామక పత్రాలను అందిచాడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ను బలోపేతం చెయ్యడంలో భాగంగా ఈ మండల కమిటీ ల నియామకం చేపట్టడం జరిగిందని రానున్న రోజులలో మిగిలిన కమిటీలు వేసి జిల్లాలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ద్వారా మరింతగా విస్తృతంగా నాయీబ్రాహ్మణ సంక్షేమం కోసం పనిచేయ్యాని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జంపాల నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీరాముల రమేష్, నగర



అధ్యక్షుడు గడ్డం రాజు, గర్శకుర్తి శంకర్, రాష్ట్ర కార్యదర్శి ముత్యాల లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు బాల సురేందర్, గర్శకుర్తి రవీందర్, మల్లెంకి శ్రీనివాస్, జనగామ సత్యనారాయణ, గర్శకుర్తి విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు పంట సహాయం 30 వేలు చెల్లించాలి

**జనగామ మే 03 (ప్రజామంటలు):** నష్టపోయిన రైతులకు పంట సహాయం 30 వేలు చెల్లించాలని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కుర్మ డిమాండ్ చేశారు. జనగామ పట్టణంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ఆయన మాట్లాడుతూ.... జనాభాలో అత్యధిక శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరికీ సమాన అవకాశాలు సామాజిక ఆర్థిక రాజకీయంగా దక్కాలన్నారు. బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. బీసీ భద్రత చట్టం తేవాలన్నారు. రాబోయే ఎలక్షన్ లో జనగామ జిల్లాలో బడుగు బలహీన వర్గాలకు అత్యధిక రాజకీయంగా సీట్లు దక్కాలని అన్నారు. తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది రాష్ట్రవ్యాప్తంగా సామాజిక న్యాయం కోసం పోరాటాలు చేస్తు జనగామ పట్టణానికి వచ్చిన సందర్భంగా కార్యకర్తలు శాలవలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జిల్లా




అధ్యక్షుడు చిర్ర వీరస్వామి, రాష్ట్ర మీడియా ఇన్చార్జి తలారి గణేష్, రాష్ట్ర కార్యదర్శి మైల అంజయ్య, గోవర్ధన్ జినుక, రాము కురుమ, అనేకమంది సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వెలుగును క్యాంపులను తనిఖీ చేసిన కలెక్టర్

**జనగామ మే 03 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని 23, 27 వార్డులు ప్రభుత్వ పాఠశాల, సెంట్ మారియా హైస్కూల్లో నిర్వహించబడుచున్న కంటి వెలుగు క్యాంపులను అదనపు కలెక్టర్



ప్రఫుల్ దేశాయ్ తో కలిసి కలక్టర్ శివలింగయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు క్యాంపులో ఏర్పాటుచేసిన సదుపాయాల గురించి సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యాంపులకు వచ్చే ప్రజల కోసం మౌలిక సదుపాయాలు కల్పించాలని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని వారికి సంబంధించిన వైద్య పరీక్షల ఆధారంగా కండ్ల అద్దాలను పంపిణీ చేయాలని అధిక సైట్ ఉన్నవారికి మెరుగైన వైద్యం కోసం సిఫారసు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ గౌడ్, కంటి వెలుగు ప్రత్యేక అధికారి డాక్టర్ ఆశాజ్యోతి, సంబంధిత వైద్యాధికారులు పాల్గొన్నారు.

## కోతులనడుమలో బొడ్రాయి ప్రతిష్టాపన

**ఎల్కతుర్తి మే 03 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కోతుల నడుమ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌస్ ఫెడ్ చైర్మన్ హుస్నాబాద్ నియోజకవర్గం బిజెపి నాయకులు శ్రీ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఈ కార్యక్రమంలో





పాల్గొన్నారు మండల పార్టీ అధ్యక్షుడు నాయకులు సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఆడెపు శ్రీ వర్ధన్, ముష్కే వెంకటేష్, శ్రీపతి మధు గౌడ్, జనగాని కృష్ణయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్, ఎర్రోళ్ల రాజు, రాజు యాద,వ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

### కారోబారుల సంఘీభావం


**కోరుట్ల టౌన్ మే 03 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలో గత 4 రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను




క్రమబద్దీకరించాలని చేస్తున్న సమ్మెకు కారోబారుల సంఘం తమ మద్దతు తెలుపుతూ సంఘ గౌరవ అధ్యక్షులు ఆరె లక్షి నారాయణ, అధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ.... వెంటనే ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం వారి న్యాయమైన కోరికలను అన్నింటిని తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ యూనియన్ సభ్యులు, పాల్గొన్నారు.

## పరామర్శించిన బొమ్మ శ్రీరామ్

**ఎల్కతుర్తి మే 03 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం, తిమ్మాపూర్ గ్రామంలో, ఇటీవల అనారోగ్యంతో మరణించిన బిజెపి దళిత మోర్చ మండల అధ్యక్షులు , మాజీ సర్పంచ్ గాజుల ఐలయ్య గారి కుటుంబ



సభ్యులను పరామర్శించిన హుస్నాబాద్ బిజెపి నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ శ్రీ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీపతి మధుకర్ గౌడ్, జనగాని కృష్ణయ్య బిట్ల లింగయ్య, పల్లెపాటి మధుకర్, దేవేందర్ రెడ్డి, ఎం. శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం,గంజాయిల నిరోధక చర్యలు ఏవీ?!

తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలపై అదుపు లేకుండా పోతోంది. మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయవనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడుతోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగత నాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చిన ఎపి సిఎం జగన్ ఇపపుడా ఊసే ఎత్తడం లేదు. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. తెలంగాణలో ఎన్నకలు దగ్గర పడుతున్న వేళ..బిఆర్ఎస్ కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు. అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగుతున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. విపక్షాలు కూడా అధికార పక్షాన్ని విమర్శించడం, రాజకీయ లబ్దికోసం నానాయాగీ చేయడం సరికాదు. ఇలాంటి డ్రామాలు కట్టిపెట్టి సంఘటన



జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్నపిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్ఛనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోక పోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. అనేక అత్యాచార ఘటనల్లో నిందితులు మద్యం మత్తులో రెచ్చిపోతు న్నారు. మద్యం, గంజాయి విచ్చలవిడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వాన్ని ప్రదర్శి స్తున్నారు. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించు కోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు. తమవల్ల వారికి ఏమవుతుందో అన్న భయం కానీ..తరవాత తామేవుతామో అన్న ఆలోచనకానీ ఆ సమయంలో ఉండదు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది. విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అకృత్యాల కట్టడికి ఏం చేయాలన్నది చర్చించాలి. మహిళలపై లైంగిక నేరాలు, అత్యాచారాలకు పాల్పడు తున్న వారిలో మద్యం మత్తులో ఉన్నవారెందరన్నది గణాంకాలు తీయాలి. అలాగే ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తోంది. దీనికి తోడు గంజాయి లభ్యత కూడా పెరిగింది. చెడు సావాసాలతో మత్తులో మునిగి నేరాలకు పాల్పడుతున్నారు. దీనికంతటకీ నిరుద్యోగం, పనులు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఇవన్నీ అరికట్టేందుకు ఏం చూయాలో ఆలోచించి ముందుకు కదిలితేనే నేరాలను అరికట్టగలం.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## ఫలితం

రవీంద్ర, తిలక్ పదవతరగతి చదువుతున్నారు. పరీక్షలు నాలుగు నెలలు ఉన్నాయి. రవీంద్ర ఊరి వెలుపల దేవాలయంలో కూర్చుని ఏకాగ్రతగా చదువుతున్నాడు. తిలక్ అక్కడకు వచ్చి "అదేమిటిరా!ఎప్పుడూ పుస్తకాల పురుగులా చదవటమేనా? పరీక్షలు ఇంకా నాలుగు నెలలు ఉన్నాయి. ఇప్పుడే ఇంత ఇదిగా చదవాల్సిన అవసరం లేదు. ఓ నెల రోజులు ఉన్నాయనగా బాగా చదివితే చాలు. కొత్త సినిమా వచ్చింది. వెళ్దాం పదా!" అన్నాడు.

" ఇప్పుడు సినిమాకు వెళ్ళటం వల్ల సమయం వఅథా అవుతుంది. ఇప్పటి నుంచి బాగా చదివితేనే పరీక్షలు బాగా రాయగలం. నేను రాను. సమయం వఅథా చేసుకోవడం నాకిష్టం లేదు"అన్నాడు రవీంద్ర.

"నీ ఖర్మ. అనుభవించు. సంతోషంగా గడపటం నీకు చేతకాదు" అంటూ వెళ్లిపోయాడు తిలక్.




మర్నాడు సాయంకాలం దేవాలయం వద్దకు వచ్చాడు తిలక్ .రవీంద్ర చేతిలోని పుస్తకాన్ని తీసి దూరంగా విసిరేశాడు తిలక్. "ఏమిట్రా! ఎప్పుడూ చదవటమేనా? కొంచెం విశ్రాంతి అవుదామని లేదా? సాయంకాలం అలా పార్కుకి వెళ్దాం పద" అన్నాడు తిలక్. కొద్దిసేపు అలా వెళ్ళి పాఠాల గురించి చర్చించి, మళ్లీ వచ్చి చదువుకుందామని తిలక్ తో కలిసి బయలుదేరాడు రవీంద్ర. తిలక్ తన స్నేహితులు నలుగురిని దారిలో జత చేసుకుని రవీంద్ర తో కలిసి పార్కు చేరుకున్నాడు. ఓ గంట పార్కులో గడిపి నచ్చక రవీంద్ర ముందుగా వచ్చేశాడు. తరువాత రవీంద్ర, తిలక్ తో కలిసి ఎప్పుడూ పార్కు వైపు వెళ్లలేదు. నాగరాజు,రమేష్ అనే మిత్రులతో కలిసి సాయంకాలం గడిపేవాడు రవీంద్ర. "ఇదేమిటిరా... మా వెంట రాకుండా వాళ్లతో గడుపుతున్నావు?" అడిగాడు తిలక్.

" మీరు సమావేశమై మన మధ్యన లేని మరో వ్యక్తిని గురించి మాట్లాడుకోవడం తప్ప మాట్లాడే మాటలు ఏమున్నాయి రా?ఓ ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకుంటున్నా రంటే చాలా వరకు వారి మాటలు అక్కడ లేని మూడో వ్యక్తిని గురించే ఉంటాయి. అలాంటివి నాకు నచ్చవు. నాగరాజు, రమేష్, నేను కలిసి ఉదయం నుంచి చదివిన వాటిని గురించి చర్చిస్తూ గడుపుతాము. ఈ చర్చా పద్ధతి వల్ల చదివింది బాగా గుర్తుంటుంది. ప్రశాంతతగా కూడా ఉంటుంది"చెప్పాడు రవీంద్ర. ఆ మాటలకు తిలక్ పెద్దగా ప్రాముఖ్యత ఇవ్వలేదు. జీవితాన్ని అనుభవించడం చేతకాదనుకుంటూ నవ్వుకున్నాడు. పరీక్షలు ఓ నెల రోజులు ఉన్నాయనగా తిలక్ పుస్తకాలు ముందరేసుకున్నాడు. ఏది ముందు చదవాలో, ఏది వెనుక చదవాలో ఏమీ పాలుపోలేదు. చదివేటప్పుడు ఆందోళనతో ఏ విషయం మీద మనసు పూర్తిగా కేంద్రీకరించలేక పోయాడు. కాలం జల్లెడలో నీళ్లలా జారిపోయింది. తిలక్ పరీక్షలు సరిగ్గా రాయలేకపోయాడు. ఫలితంగా మూడు పరీక్షలు తప్పాడు. రవీంద్ర ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. ఇంట్లో ఏకాంతంగా మౌనంగా కూర్చుని విచారిస్తున్న తిలక్ వద్దకెళ్లాడు రవీంద్ర. భుజంపై చేయి వేసి "ఒరేయ్! తిలక్... విచారిస్తూ కూర్చుంటే ఉన్న కాలం కూడా ఖర్చు అవ్వటం తప్ప పోయిన కాలం తిరిగి రాదు. ఇప్పుడు కావలసింది విచారం కాదు. పరీక్ష తప్పటానికి కారణాలను అన్వేషించటం. నీ పనిలో విజయం సాధించడానికి మొదట కాలం విలువను గుర్తించు. వాయిదా వేయటం, ఆత్మ వంచనతో ఏవేవో కారణాలు మనసుకు సర్ది చెప్పుకుని,చేయాల్సిన పని నుండి తప్పుకోవడం చేయకు. ఏ పని ముందు చేయాలి? ఏది వెనుక చేయాలి?అనే ప్రణాళిక ఉండాలి. చదువటమనేది ముఖ్యంమైన పని. నిత్య కార్యక్రమం. సినిమాలకు,షికార్లకు వెళ్లడం పరీక్షల తర్వాత కూడా చేయవచ్చు. సరైన ప్రణాళిక, కఅషి,పట్టుదల, ఏకాగ్రత,సాధిస్తామన్న ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చు. గుర్తుంచుకో" అన్నాడు రవీంద్ర.

రవీంద్ర సలహా ప్రకారం తిలక్ ఏకాగ్రతతో, అంకితభావంతో, నిరంతరం చదివి,మళ్ళీ పరీక్షలు వ్రాసి ఘనవిజయం సాధించాడు.

– డి.కె. చదువుల బాబు. ప్రొద్దుటూరు
కడపజిల్లా. 9440703716

# ధర్మపురి క్షేత్రంలో నరసింహునికి అన్నకూటోత్సవం

ధర్మపురి క్షేత్రస్థ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థా నంలో నిర్వహిస్తున్న స్వామివారి నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా బుధ వారం ప్రధానాలయమైన లక్ష్మీ సమేత యోగానంద నరసింహాలయంలో అన్నకూటోత్సవ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. స్వామి వారి గర్భాలయాన ఎదురుగా కూటం అన్నం ఉంచి, ఆరగింపు జరిపితే, స్వామి వారు సకల ప్రాణులకు ఆహారం ప్రసాదిస్తారని ఆగమ శాస్త్రానుసారం ఏడాది కోమారు నవరాత్రి దినాలలో జరిపే ఈ ఆరుదైన



కార్యక్రమం సందర్భంగా ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య చొరవతో, దేవస్థానంలో ప్రత్యేకించి తయారు చేయించిన అన్న నివేదనలను అర్చకులు శ్రమకోర్చి గంపలలో తెచ్చి, ప్రధానాలయంలో స్వామి సన్నిధిన అన్న కూటం ఏర్పాటు చేసి, వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా నివేదించారు. అనంతరం భక్తులకు ప్రసాదాల రూపంలో నైవేద్యాలను అందజేశారు. ఏసీ ఈఓ శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### ఘనంగా లక్ష తులసి పూజ

దేవస్థానంలో నిర్వహిస్తున్న నరసింహ గర్భ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీయోగానంద లక్ష్మీ నరసింహ స్వామికి బుధ వారం లక్ష తులసీదళ అర్చనలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఏసీ,ఇఓ శ్రీనివాస్ సంకటాల నిర్వహణలో, పునరుద్ధరణ కమిటీ సభ్యుల భాగస్వామ్యంతో, ఆస్థాన వేద పండితులు రమేశ శర్మ, ముత్యాల శర్మ, ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, రమణాచార్య, వంశీ, కిరణ్ అర్చకులు, ఆర్చక పురోహితులు బొజ్జా సంతోష్ శర్మ సంపత్ కుమార్ శర్మ, రాజగోపాల్ శర్మ, సిబ్బంది ఆధ్వర్యంలో అష్టోత్తర శత (108) పుష్పార్చన కార్యక్రమాన్ని విధివిధాన సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. అశేష భక్తజనం పాల్గొన్నారు.

### నరసింహ జయంతికి విస్తృత ఏర్పాట్లు

ప్రాచీన క్షేత్రమై, పలు ప్రత్యేక ప్రాధాన్యతలను సంతరించుకున్న వివిధ దేవాలయాల సముదాయంతో విరాజిల్లుతున్న ధర్మపురి క్షేత్రంలోని ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ ఆలయాలలో మే 4వ తేదీ గురు వారం నరసింహ నవరాత్రి ఉత్సవ వేడుకలలో చివరి ఘట్ట మైన నరసింహ జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరి పేందుకు ఏర్పాటు చేస్తున్నారు. "ఉగ్రం వీరం మహా విష్ణుం జ్వలంతం సర్వతో ముఖంబీ నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహం" అనే మంత్రంతో నరసింహ స్వామిని పూజిస్తే శత్రు జయం కలుగుతుంది. పగలు రాత్రి కాని సంధ్యా సమయాన, నరుడు జంతువు కాని రూపంతో, భూమ్యాకాశాలు కాని తొడలపై, సజీవము నిర్జీవమూ కాని చేతి గోళ్ళతో, హిరణ్యకశిపుని చీల్చి భక్తజన రక్షకుడై, సుదర్శన, శంఖ, చక్ర, ఖడ్గ, అంకుశ, పాశ, పరశు, ముసల, కులిశ, పద్మాదులను కలిగి గదాధరుడై ప్రకాశించిన ఉగ్రనారసింహ అవతార తత్వం మిగతా అవతారాలకు భిన్నమైన అవతారం. ఉగ్ర, యోగ నారసింహ స్వాములుగల ధర్మపురి దేవస్థానంలో నరసింహ నవరాత్రి ఉత్సవాల చివరి రోజైన జయంతి పర్వ దినాన సాంప్రదాయ పద్ధతిలోప్రత్యేక జన్మదిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

'వృషభే స్వాతి నక్షత్రే చతుర్దశ్యాం శుభదినే, సంధ్యా కాలే నిశాయుక్తే సంభోద్భూతం నృకేసరి'బీ వైశాఖ శుక్లపక్ష చతుర్దశి స్వాతి నక్షత్ర ప్రదోషకాలంలో నరసింహుడు అవతరించాడు. ముఖ్యంగా నరసింహ జన్మ తిథి త్రయోదశి, జన్మ నక్షత్రం స్వాతి కలిసి వస్తున్న అపురూప దినాన నరసింహ జయంతి ఉత్సవంలో భాగంగా ఉదయాత్పూర్వం నుండి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, పంచోపనిషత్ యుక్త పూజలు, సంభోద్భవకాల విశేష పూజలు, దీపోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. దేవస్థానం ఏసీ ఈఓ శ్రీనివాస్ సంకటాల, దేవస్థానం అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో, అర్చకులు, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశశర్మ ఆచార్యత్వంలో విశేష కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లలో నిమగ్నమైయున్నారు.

నరసింహ జయంతి రోజున అభిషేకం, సంభోత్సవ పూజలు చేయించ దలచిన భక్తులు 516 రూపాయలు స్వయాన, డిడి, స్వయంగానైనా చెల్లించి, గోత్రనా మాలు, చిరునామాలను తెలిపితే పూజలు వారిపేరున జరిపించి, ప్రసాదాదులు పోస్టు ద్వారా పంపగలమని ఈఓ శ్రీనివాస్ తెలిపారు. అలాగే నిత్యాన్నదాన పథకానికి సంబంధించి విరాళాలు సమర్పించ దలచిన భక్తులకు, దాతలకు 80 (జి) కింద ఆదాయ పన్ను మినహాయింపు సౌకర్యం ఉందని శ్రీనివాస్ వివరించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# బొగ్గు కొరత-బయటపడేదెలా?

మన దేశంలో ప్రస్తుతం విచిత్ర పరిస్థితి నెలకొంది. ఒకవైపు విద్యుత్ డిమాండ్ పెరుగుతుంటే మరో వైపు బొగ్గు కొరత విస్తరిస్తోంది. దేశీయం గా ఉత్పత్తి అవుతున్న బొగ్గు ఇక్కడి అవసరాలకు సరిపోవడం లేదు. దీంతో విదేశాల నుంచి పెద్ద ఎత్తున దిగుమతులు చేసుకుంటున్నాం. అంతర్జాతీయ మార్కెట్లో బొగ్గు ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి ఆలోచించాలంటున్నారు సైంటిస్టులు. సహజంగా ఏ దేశ అభివృద్ధి అయినా విద్యుత్‌పైనే ఆధారపడి ఉంటుంది. మన దేశంలో ఉత్పత్తి అయ్యే సంప్రదాయ విద్యుత్‌లో 53 శాతం వాటా థర్మల్ పవర్‌దే. అంటే నల్ల బంగారానిదే. మన దేశంలో కొంత కాలంగా విద్యుత్ వాడకం పెరిగింది. పరిశ్రమలు, వ్యవసాయంతోపాటు ఇళ్లలో విద్యుత్ వాడకం ఎక్కువైంది. దీంతో విద్యుత్‌కు డిమాండ్ పెరిగింది. పెరిగిన డిమాండ్‌కు తగ్గట్టు థర్మల్ కేంద్రాల్లో ఉత్పత్తి పెరగాలి.కానీ అది జరగడం లేదు. అనేక థర్మల్ కేంద్రాల్లో బొగ్గు కొరత తీవ్రంగా ఉంది. బొగ్గు కొరత నేపథ్యంలో అనేక థర్మల్ కేంద్రాలు మూతపడే స్థితికి చేరుకుంటున్నా యి. పెరిగిన విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్టు థర్మల్ కేంద్రాలు విద్యుత్ ఉత్పత్తి చేయాలంటే రానున్న రోజుల్లో ప్రైవేటు గనులపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ఇతర దేశాల బొగ్గు గనుల యాజమాన్యాలు ధరలను ఎడాపెడా పెంచేస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిన ధరలకు బొగ్గు కొనలేక అనేక థర్మల్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి తగ్గించేశారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో అనేక ప్రైవేటు కంపెనీలు వేలంలో బొగ్గు గనులను చేజిక్కించుకుంటున్నాయి. దీంతో ఉత్పత్తి వ్యయం పెరిగిందనే పేరుతో బొగ్గు ధరలను ప్రైవేటు కంపెనీలు పెంచి వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలా పెరిగిన రేట్లకు బొగ్గు కొంటే ఆ ప్రభావం అంతిమంగా ప్రజలపై పడటం ఖాయం అంటున్నారు విద్యుత్ రంగ నిపుణులు. నెలవారీ కరెంటు బిల్లులు ఎడాపెడా పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు.
బొగ్గు కొరత నేపథ్యంలో ప్రపంచ దేశాలన్నీ ఆయా దేశాల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఇంధన వనరులను సన్నద్ధం చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితులను కేంద్రం కూడా అర్థం చేసుకోవాలి. దాహం వేసినప్పుడు బావి తవ్వడం కాకుండా ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలంటున్నారు విద్యుత్ రంగ నిపుణులు. అనేక దేశాలు విద్యుత్ ఉత్పత్తి కోసం కేవలం బొగ్గు మీదే ఆధారపడటం మానేసి చాలా



కాలమైంది. భారత్ మాత్రం ఇప్పటికీ నల్ల బంగారాన్నే నమ్ముకుంది. ఈ వైఖరి ఎంత మాత్రం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు ఇంధన రంగ నిపుణులు.
మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పటికైనా ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై పాలకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి. ఆ దిశగా చర్యలు చేపట్టాలి. అలా జరిగినప్పుడే బొగ్గు నిల్వల్లో తేడాలు వచ్చినా ఆ ప్రభావం విద్యుత్ ఉత్పత్తిపై పడదు. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ సేఫ్ జోన్‌లో ఉంటుంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులు అనగానే అందరికీ వెంటనే గుర్తుకువచ్చేది% సౌర విద్యుత్. సూర్య కిరణాల నుంచి విద్యుత్ తయారు చేసుకోవడమే సౌర విద్యుత్. ఇళ్లు లేదా పరిశ్రమల పైకప్పులకు పలకలు ఏర్పాటు చేసుకుంటే చాలా సులభంగా కరెంటు తయారు చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు.
గుజరాత్ మెహసాని జిల్లాలోని ఓ చిన్న గ్రామం మొధేరా. ఈ గ్రామం సౌర విద్యుత్ తయారీలో దేశవ్యాప్తంగా రికార్డు సృష్టిస్తోంది. మొధేరా గ్రామంలోఎటు చూసినా సోలార్ ప్యానెల్సే కనిపిస్తుంటాయి. గ్రామస్థులెవరూ, సంప్రదాయ విద్యుత్ మీద ఆధారపడరు. సౌర విద్యుత్‌కే జై కొడతారు. మొధేరా గ్రామం ప్రత్యేకత మరోటి ఉంది. ఊళ్లో కరెంటు పోవడం అనే మాటే వినపడదు. ఇరవై నాలుగు గంటలూ సౌర విద్యుత్ అందుబాటులో ఉంటుంది. గుజరాత్ ప్రభుత్వం సౌరవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి మొధేరా గ్రామానికి కొంత భూమిని కూడా అందచేసింది. కిందటేడాది నవంబరు నెలలో ప్రధాని నరేంద్ర మోడీ, మొధేరా గ్రామానికి వెళ్లారు. సోలార్ పవర్‌లో మొధేరా సాధించిన విజయాన్ని చూసి గ్రామస్థులను అభినందించారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల్లో సోలార్ పవర్ తరువాత వినిపిస్తున్న పేరు విండ్ పవర్. ప్రపంచమంతటా విండ్ పవర్ చాలా పాపులర్. క్లీన్ ఎనర్జీగా విండ్ పవర్‌కు పేరుంది. పవన విద్యుత్‌లో భారత్ సత్తా చాటింది. ఏడాదికి 39.2 గిగావాట్ల విండ్ పవర్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యం మన దేశానికి ఉంది. వచ్చే ఐదేళ్లలో మరో ఇరవై గిగావాట్ల విండ్ పవర్‌ను తయారు చేసే సామర్థ్యం భారత్‌కు వస్తుందని గ్లోబల్ విండ్ ఎనర్జీ కౌన్సిల్ జోస్యం చెప్పింది. అమెరికా అయితే విండ్ పవర్ సెక్టార్‌కు టాప్ ప్రయారిటీ ఇస్తోంది. అగ్రరాజ్యమైన అమెరికాలో లక్ష మందికిపైగా అమ్మాయిలు, అబ్బాయిలు విండ్ పవర్ సెక్టార్‌లో పని చేస్తున్నారు. విండ్ పవర్ టెక్నీషియన్ ఉద్యోగానికి అమెరికాలో ప్రస్తుతం బోలెడంత క్రేజ్ ఉంది. మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్‌లో 2050 నాటికి ఆరు లక్షల ఉద్యోగాలు కల్పించడానికి అమెరికా ప్రభుత్వం ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తోందన్నది వాషింగ్టన్ డీసీ వర్గాల సమాచారం. బొగ్గు కొరతకు ఉన్న మరో ప్రత్యామ్నాయమే బయో గ్యాస్ పవర్.
వ్యర్థాలతో కూడా విద్యుత్ తయారు చేయవచ్చంటున్నారు సైంటిస్టులు. ఈ ప్రక్రియలో కాలు ష్యం అనే ముచ్చటే ఉండదు. ఎక్కువగా పరిశ్రమల్లో వినియోగించే వ్యర్థాలతో బయోగ్యాస్‌ను తయారు చేస్తారు. విదేశాల్లో చాలా చోట్ల బయోగ్యాస్‌పై ఆధారపడి వాహనాలు నడపడం కనిపిస్తుంది. మాములు ఇంధనాల వాడకం వల్ల వచ్చిన కర్బన పదార్థాల కంటే ఇలా బయోగ్యాస్‌తో విడుదలయ్యే వ్యర్థాలు 95 శాతం మేర తక్కువగా ఉంటాయన్నారు సైంటిస్టులు. ఒక్కమాటలో చెప్పాలంటే బయో గ్యాస్ పవర్‌తో పర్యావరణానికి మేలు జరిగినట్లే. బొగ్గుకు ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది.దేశంలో విద్యుత్ సంక్షోభం రాకముందే కేంద్ర ప్రభుత్వం మేల్కొనాలి. రానున్న రోజుల గడ్డు రోజులను అంచనా వేసి దూరదృష్టితో వ్యవహరించాలి. భవిష్యత్‌లో దేశంలో విద్యుత్ కొరత అనేది లేకుండా చూడాలంటున్నారు ఇంధనరంగ నిపుణులు.

# మన్‌కీ బాత్ శతకం

ప్రధాన మంత్రి మన్‌కీ బాత్ (మనసులోని మాట) శత సందర్భం మొన్న ఆదివారం నాడు అట్టహాసంగా జరి గింది. భావోద్వేగ భాషకు, ఆవేశం ఉట్టిపడే హావభావాలకు పెట్టింది పేరైన మోడీ ఈసారి కూడా భారత ప్రజలతో తనకున్న గాఢానుబంధాన్ని వేనోళ్ల తలచుకొంటూ పరవశించిపోయారు. జనతా జనార్దన్ అంటూ వారిని కీర్తించారు. మన్‌కీ బాత్ అంటే వ్యష్టి నుంచి సమష్టి అన్నారు. నా నుంచి మనంకి ప్రయాణమన్నారు. ప్రధాని మోడీ తన వందవ మన్‌కీ బాత్‌లో మహిళా సాధికారత గురించి మాట్లాడారు. ప్రతి నెలా తాను నిర్వహించే ఈ కార్యక్రమం మహిళల సాధికారత అంశాన్ని ముందుకు తెచ్చిందన్నారు. వివిధ సామాజిక సమస్యలపై జన చైతన్యాన్ని రగిలించడానికి కారణమయ్యిందన్నారు. రేడియో ద్వారా నిర్వహిస్తున్న మన్‌కీ బాత్ స్వచ్ఛత నుంచి బేటీ బచావో, బేటీ పడావో వరకు అనేక ప్రజా ఉద్యమాలను రగిలించిందన్నారు. ప్రధాని వందవ ప్రసంగాన్ని న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి వేదిక నుంచి కూడా ప్రసారం చేశారు. భారతీయ జనతా పార్టీ లక్ష్యం రెండంచుల కత్తి. మొదటి అంచు ప్రజలను వాస్తవాలకు దూరంగా భక్తి, మత ప్రాతిపదిక జాతీయత వంటి ఆవేశ ప్రధానమైన అంశాల వైపు మళ్ళించడం. రెండో అంశం దేశాన్ని కార్పొరేట్లకు అందులోనూ తమకు బాగా ఉపయోగపడే శక్తులకు అప్పజెప్పడం.ఆవేశాన్ని రగిలించే లక్ష్యంలో భాగంగానే మన్‌కీ బాత్ ఊడిపడింది. మొట్టమొదటి మన్‌కీ బాత్ 2014 అక్టోబర్ 3 తేదీన ప్రసారమైంది. కనీసం 100 కోట్ల మందైనా ఆలకించారని, వీరు ఒక్కొక్కరూ వొక్క మన్‌కీ బాత్‌నైనా విన్నారని చెబుతున్నారు. అందుచేత ఇంతకు మించిన అత్యంత ప్రాచుర్యం గల కార్యక్రమం లేదని అంటున్నారు. యోగ నుంచి పారిశుద్ధ్యం వరకు ప్రధాని మాట్లాడని అంశం లేదు. అయితే అవన్నీ గొప్ప గొప్ప మాటలతో శ్రోతలను గాల్లో తేలించడానికి ఉద్దేశించినవే. ఆచరణలో ఏమి జరిగిందనేది శూన్యమే. ఉదాహరణకు బేటీ బచావో నినాదమే ఉంది. అది విజయవంతం కాగల కార్యక్రమంగా మారిందెప్పుడు, బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దీనిని ప్రజోద్యమంగా మార్చి దేశంలోని మహిళలను బంధ విముక్తులను చేసేలా చేయొచ్చు కదా! అది మాత్రం జరగదు. మన్‌కీ బాత్ కింద ఇంత వరకు రూ. 830 కోట్లు ఖర్చు చేసినట్టు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు ఇసుదాన్ గధ్వి ఆరోపించారు. ~నిని ఆల్ ఇండియా రేడియో ఖండించింది. మొత్తం ఖర్చు రూ. 8 కోట్లకు మించలేదని చెప్పింది. ఇటువంటి వివాదాలను పట్టించుకోవలసిన పని లేదు. దేశాధినేత దేశ ప్రజలతో సంబంధాలు కలిగి ఉండడాన్ని ఎంతమాత్రం ఆక్షేపించలేము. అయితే ప్రజలతో మాట్లాడినప్పుడు వారి కష్టసుఖాలు తెలుసుకోడం కనీసం వొక్క కష్టాన్నయినా తొలగించగలనని హామీ ఇచ్చి నెరవేర్చడం ప్రధాని బాధ్యత. రాచరికంలో ధర్మ గంట మోగిందంటే రాజు ప్రత్యక్షమై ప్రజల బాధలు తీర్చేవారని చెబుతారు. వంద మన్‌కీ బాత్ లలో ఒక్కటైనా ప్రజా సమస్య పరిష్కారమైందా? బెంగాల్‌కి చెందిన తృణమూల్ కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ ఎంపి మొహువా మొయిత్రా ఈ సందర్భంలో రెండు అంశాలు లేవనెత్తడం సమంజసంగా వుంది. బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీజీ జంతర్ మంతర్‌లో ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్స్ గురించి ఏమి చెబుతారు, హిండెన్‌బెర్గ్ బయటపెట్టిన అదానీ స్టాక్




మార్కెట్ కుంభకోణాన్ని ఏమంటారు అని ఆమె ప్రశ్నించారు. ప్రధాని మోడీ నుంచి సమాధానం వస్తుందా? దేశ సౌభాగ్యాన్ని కోరే ప్రధానులు ఇటువంటి అంశాలపై గొంతు చించుకోరు. దేశానికి అవసరమైన ఉద్యోగాల కల్పన, చైనాను తలదన్నుతూ ఎగుమతులు పెంచుకోడం వంటి వాటి మీద దృష్టి పెడతారు. ప్రజలతో సంబంధాల పేరిట ఆచరణలో నిరూపించలేని ఉద్వేగ ప్రసంగాలు చేసి ఊదరగొట్టి మన్‌కీ బాత్ అనడం సమంజసమా? మనస్సున్న వాళ్ళెవరూ ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుకోవాలనుకోరు. ప్రజలిచ్చిన ఓటు మీద అధికారం సాధించుకున్న వారు వారి మేలు కోసం తామే ప్రజాహిత రాజ్యాన్ని నడపవలసి వుండగా, ప్రైవేటుకు అప్పగించి చేతులు దులుపుకోడం వల్లనే దేశం ఇప్పటికీ ఇంత దారిద్ర్యంలో కూరుకుపోయి వుంది. వాస్తవానికి ప్రజాస్వామ్యం కమ్యూనిజానికి మించిన గొప్పవరం. కాని ఆచరణలో ప్రజాస్వామ్యం పేరు చెప్పి సంపన్నుల రాజ్యాన్ని అమలు చేస్తున్నారు.



## అంగరంగ వైభవంగా
# డోలోత్సవ వేడుకలు

### శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన వేణుగోపాలస్వామి పంచాహ్నిక
### బ్రహ్మోత్సవాలలో 3వ రోజు డోలోత్సవము

**జగిత్యాల మే3(ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ వీధిలో వేణుగోపాల స్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి వారి పంచాహ్నిక బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి .ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు నంబి వేణుగోపాల ఆచార్య నేతృత్వంలో మూడవ రోజు బుధవారం ఉదయము సేవా కాలము, శాత్తుమురై, నవగ్రహ హెూమము, నవగ్రహ పూజలు ,సంతాన గోపాల హవనము 12 గంటలకు నిత్య పూర్ణాహుతి తీర్థప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమము తిరిగి సాయంత్రం 4-30ని: శ్రీ విష్ణు సహస్రనామ పారాయణము5-30ని: విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహ వచనము ,డోలోత్సవము, వేద సదస్సు, 8-30ని: బలిహరణములు,







తీర్థ ప్రసాద వితరణ ప్రతినిత్యం ఉదయం సాయంత్రం తులసి, పుష్ప, కుంకుమార్చనలు, గ్రహచార దోషములు, తొలగడానికి గ్రహ జపాదులు నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. వైదిక క్రతువులు యజ్ఞాచార్యులు గోవర్ధనగిరి నవీన్ కుమారాచార్యులు , దెబ్బట శ్రీమన్నారాయణ చార్యులు, కాండూరి ఆచార్య వర్చీస్, పాంచ జన్య ఆచార్య, సభాపతి సూర్యనారాయణ శర్మ,నంబి రాంగోపాల్ ఆచార్యులు, సత్యనారాయణ ఆచార్యులు, పార్థసారథి ఆచార్యులు, నృసింహాచార్యులు, విష్ణువర్ధనాచార్యులు, చిలుక ముక్కు సృజనాచార్యులు తో పాటు జన్మంచి భరత్ శర్మ,గోవిందుల రాధ కృష్ణ, గోసంగారి అజయ్ శర్మ, గోసంగారి మహాదేవ్ శర్మ, పాలేపు వెంకటేశ్వర శర్మ, శుక్ల యజుర్వేదం వేద విద్యార్థులు శ్రీ రంగ వైభవాచారి,శ్రీ విష్ణుచరణఆచార్యులు, తిగుళ్ల విష శర్మ ,పాలెపు చంద్ర శేఖర శర్మ, బండపెల్లి జగన్ శర్మ,జన్మంచి శంకర్ శర్మ, పాలేపు సాయి శర్మ,రుద్రాంగి అజిత్ శర్మ, రుద్రాంగి బానుమూర్తి శర్మ, కార్యక్రమంలో టీ వి సూర్యం, తౌటు రామచంద్రము, చిలుకమర్రి మురళి మనోహరాచారి, న్యాయవాది రేపల్లె హరికృష్ణ దంపతులతో పాటు న్యాయవాది బాశెట్టి జ్ఞాన ప్రకాష్, గీత సత్సంగ్ కార్యదర్శి పాంపాటి రవీందర్ దంపతులు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాల వితరణతో పాటు ఆశీర్వచనము చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు నంబి వేణు గోపాల ఆచార్య నిత్య కార్యక్రమ ప్రాశస్త్యం ను వివరించారు.మాతలచే సామూహిక కుంకుమార్చన పాలేపు.చంద్రశేఖర్ శర్మ నిర్వహించారు.

# గులాబీల మల్లారెడ్డి ఖైదీ సంకల్పం

గులాబీల మల్లారెడ్డి కలం నుండి జాలువారిన "పల్లె పొలిమేరల్లో" కవితా సంపుటిలోని "ఖైది సంకల్పం" కవితపై విశ్లేషణా వ్యాసం. నేరస్తులు అంటే సమాజంలో చెడు అభిప్రాయం ఉంది. నేరాలు, ఘోరాలు, హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలు, దొమ్మీలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వాళ్లను బంధించి జైలుకు పంపిస్తారు. నేరస్తులు నేరాలు చేయడమే వృత్తిగా ఏర్పరచుకుంటారు. కరుడుగట్టిన నేరస్తులు నేరసామ్రాజ్యం స్థాపించి నేరాలకు పాల్పడుతుంటారు. అటువంటి నేరస్తుల ఆట కట్టించేందుకు పోలీసులు, చట్టాలు, న్యాయస్థానాలు, ఉన్నాయి. నేర నిరూపణ కాగానే న్యాయస్థానం నేరస్తులను జైలుకు పంపిస్తారు. జైల్లో ఉన్న నేరస్తులను ఖైదీలు అంటారు. న్యాయస్థానం నేరస్తులను జైలుకు పంపించడం వారికి సరియైన శిక్ష. కాని ఒక ఆశయం కోసం స్వరాజ్య సాధనే లక్ష్యంగా స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వాళ్ళతో పోరాడి అల్లూరి సీతారామరాజు అమరులయ్యారు. బ్రిటిష్ వాళ్ళతో స్వరాజ్యం కోసం పోరాడుతూ చాలామంది యువకులు పట్టుబడి జైలు పాలయ్యారు. స్వాతంత్రం సాధించాలన్న లక్ష్యం సంకల్పం వాళ్లలో కనిపించేది,వాళ్లను రాజకీయ ఖైదీలు ఉంటారు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ పార్లమెంట్లో బాంబులు వేసి పట్టుబడ్డారు. తప్పించుకునే అవకాశం ఉన్న పారిపోలేదు. బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, అలాంటి గొప్ప వాళ్లను ఉరితీశారు. అశేష భారత ప్రజానీకం దృష్టిలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ అమరులుగా నిలిచారు. చరిత్రలో ఆ ముగ్గురికి విశేషమైన స్థానం ఉంది. ప్రతి సంవత్సరం ఆ విప్లవ వీరులకు నివాళులర్పిస్తారు. భరతమాత దృష్టిలో కలకాలం గుర్తుండిపోయే వీరులు.



గులాబీల మల్లారెడ్డి

గులాబీల మల్లారెడ్డి జైల్లో ఉన్న ఖైది సంకల్పాన్ని మొక్కవోని ధైర్యాన్ని కవిత్వీకరించారు.

కవితను కొత్త పుంతలు తొక్కించారు. ఖైదీలు ఎక్కడ ఉంటారు? అని ప్రశ్నిస్తే జైలులో అని టక్కున సమాధానం చెబుతారు. కటకటాల్లో ఖైదీ అంటే జైల్లో ఉన్న ఖైది. జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైది ఏం చేస్తుంటారు? ఇనుప ఊచలు లెక్కపెడుతుంటాడు. లోకానికి దూరంగా ఇనుప కడ్డీల అవతల ఖైది.

ఖైది కళ్ళ లో చిరునవ్వులు ఉంటాయా?
ఖైది చూపుల్లో చిరు దివ్వెలు ఉంటాయి ?
ఖైది ముఖారవిందంలో తరగని సంకల్పం ఉంటుందా?

మల్లారెడ్డి కవి ఖైది కళ్ళల్లో చిరునవ్వులు చూశారు. చిరునవ్వులు పూయించారు . ఖైది చూపుల్లో చిరుదివ్వెలు చూశారు. ఖైది ముఖారవిందంలో తరగని సంకల్పాన్ని చెదిరిపోని దీక్షను చూశారు. ఒక లక్ష్యం కోసం, ఒక ఆశయం కోసం, ఒక ఆదర్శం కోసం, మొక్కవోని దీక్షతో పనిచేసిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, వారిలో మంచి లక్షణాలను మనం చూశాం.

స్వాతంత్రం కాంక్షించి ఎందరో వీరులు అమరులయ్యారు. ఆ త్యాగాల ఫలితం మనం సాధించుకున్న స్వరాజ్యం. ప్రత్యేక తెలంగాణ కోసం తొలి దశ ఉద్యమంలో 1969 సంవత్సరంలో 369 మంది యువకులు బలి అయ్యారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు బలిదానాలు చేశారు. ఆ వీరుల త్యాగధనుల అర్పణమే మనం అనుభవిస్తున్న బంగారు తెలంగాణ.ఆ యువకులు బలి అయి తెలంగాణ పువ్వులు పూయించారు. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఏర్పడింది. తెలంగాణ కొరకు ఎందరో యువకులు జైళ్ల పాలయ్యారు. తన రక్తాన్ని ఇచ్చి నవమాసాలు కడుపులో మోసిన తల్లి తన కొడుకు జైలులో చూడవలసిన రావడం చూడవలసిన అమ్మకే కన్నీళ్లు. విద్యాబుద్ధులు నేర్పించి పెంచిన కొడుకు పై తల్లికి అపారమైన ప్రేమ అభిమానాలు ఉంటాయి.

నువ్వేం చేసావు నాన్న?
ఎవరికోసం చనిపోతావు ?
అర క్షణం మౌనం .

అమ్మ అలా అడగగానే. అమ్మ ఎవరు? ప్రత్యక్ష దైవం, పరమాత్మ స్వరూపం. అలా అడగడం సహజం.

ఎక్కడో మారుమూల
గుండె కొండల్లో ప్రతిధ్వనులు

మనుషులకు గుండెలు ఉంటాయి మనుషులు మాట్లాడితే ధ్వనులు వినిపిస్తాయి అవే ప్రతిధ్వనులుగా వినిపిస్తాయి కానీ కొండలకు కూడా గుండెలు ఉంటాయని వాటికి ప్రతిధ్వనులు ఉంటాయని మల్లారెడ్డి తెలియజేస్తున్నారు.

ప్రజల కోసం
వ్యవస్థ మార్పు కోసం
సమస్త జనావళి సుఖసంతోషాల కోసం

అడవి బాట పట్టి మారుమూల కొండల్లో కోనల్లో నివసిస్తూ ప్రజల కోసం అహోరహం శ్రమ పడుతూ వ్యవస్థ మార్పు కోసం సమస్త జనావళి సుఖసంతోషాల కోసం పోరు బాట పట్టిన యువకుడిని బంధించి జైల్లో వేశారు.

మరుక్షణమే అమాయకపు అమ్మ కోసం బదులు అమ్మ ను ఓదార్చడం కోసం అమ్మతో మాట్లాడుతున్నాడు. అమ్మకు ధైర్యం నూరిపోస్తున్నాడు.

అమ్మ పక్కింటి చిన్నాన్న ఎలా ఉన్నాడు
కలరా తో చనిపోయాడు
నాన్నగారి స్నేహితుడు అప్పారావు.
ఇద్దరాడపిల్లల పెళ్లిళ్లు చేయలేక మనోవ్యాధితో మంచం పట్టాడు
రేపో మాపో రోజులు లెక్కబెట్టుతున్నాడు
అందరు అంతేనమ్మా
ఏదో ఒక రోజు పోవాల్సిందే...

**జాతస్య హి ధృవో మృత్యు :** భగవద్గీతలో ఉంది శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి ప్రబోధిస్తున్నాడు ఎందువలననగా పుట్టిన వారికి మరణము తప్పదు మనం ఈ భూమి మీదకు వచ్చింది ఏదో ఒక రోజు మళ్ళీ మనం తిరిగి వెళ్లి పోవాల్సిందే. పుట్టడం గిట్టడం ఇది ఒక అనివార్య కార్యక్రమం. దీన్ని ఎవరు ఆపలేరు. ఇది ఒక జీవన చక్రం. జీవిత ప్రయాణం అని తాత్వికంగా అమ్మకు ప్రబోధిస్తున్నాడు.

కానిజి
మా కలలు నిజాలు అవుతాయి
అప్పుడే కటకటాలుండవు
కన్నీళ్లు ఉండవు

అమ్మకు తెలియజేస్తున్నాడు. ఏ సంకల్ప సాధన కోసం మేము పోరాడుతున్నామో మా కలలు నిజాలు అవుతాయి. అప్పుడు కటకటాల జైళ్లుండవు. కన్నీళ్లుండవు.అమ్మ కళ్ళల్లో కన్నీళ్లు కాదు, ఆనంద భాష్పాలు.

ఖైది కళ్ళల్లో
తిరుగుబాటు బావుటా రెపరెపలాడింది

సాధించుకున్న స్వాతంత్రంలో స్వాతంత్రం లేదని ఇంకా యువకులు మార్పు కోసం పోరాడుతున్నారు.

తల్లులు పిల్లలను ఖైదిలుగా చూస్తున్నారు. ఈ వ్యవస్థ మారాలని కాంక్షించే వాళ్ల లో గులాబీల మల్లారెడ్డి ఒకరిని వారు రాసిన కవిత "ఖైది సంకల్పం" సమాజానికి ఒక ప్రేరణగా నిలుస్తుంది.



– నరేంద్ర సందినేని
కరీంనగర్,7093030259

# మెదక్ ఆస్పత్రిలో మనవడకి టీకా

### ప్రభుత్వాసుపత్రులపై పెరిగిన నమ్మకం : ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి వెల్లడి

**మెదక్,మే3(ప్రజామంటలు):** రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మెదక్ ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం ఉదయం తన మనవడికి టీకా ఇప్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వ ఆస్పత్రులు సమస్యలకు నిలయంగా ఉండేవన్నారు. దాంతో ప్రజలు ఆ ఆస్పత్రులకు వచ్చేందుకు జంకే వారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. ఆస్పత్రుల స్థాయి





పెంచడంతోపాటు కోట్లాది రూపాయలు వెచ్చించి అత్యాధునిక యంత్రాలు, పరికరాలు సమకూర్చారని, వైద్యులతోపాటు ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేశారని చెప్పారు. జిల్లా కేంద్రాల్లో ప్రత్యేకంగా అన్ని హంగులతో మాతా శిశుసంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రైవేట్ హాస్పిటళ్లకు ధీటుగా ఉన్న ఆస్పత్రులకు ఆదరణ బాగా పెరిగిందని, మెరుగైన వైద్య సేవలతోపాటు కేసీఆర్ కిట్, 12000 నగదు సాయం అందిస్తుండటంవల్ల వీటిలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆమె చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా హరీశ్ రావ్ బాధ్యతలు తీసుకున్న తరువాత మెదక్ జిల్లాలో ప్రభుత్వ పరంగా వైద్య సేవలు మెరుగు పరచడంపై స్పెషల్ ఫోకస్ పెట్టారని పద్మాదేవేందర్ రెడ్డి తెలిపారు. జిల్లా ఆస్పత్రి ఐసీయూ, డయాలసిస్ సెంటర్, డయాగ్నోసిస్ హబ్, ఆక్స ఎలాంట్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని, అన్ని రకాల చికిత్సలు జరుగుతున్నాయని గుర్తుచేశారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు

### ఆధార్ కార్డు ఉన్న వారందరికీ అవకాశం
### సీఎస్సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో 140 రకాల వైద్య,రక్త పరీక్షలు
### మంత్రి గంగుల కమలాకర్ వెల్లడి

**కరీంనగర్,మే3, (ప్రజామంటలు):** భవన నిర్మాణ, కార్మిక సంక్షేమ బోర్డు సహకారంతో ముంబై సీఎస్సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో 140 రకాల వైద్య, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని మంత్రి గంగుల కమలాకర్ ప్రకటించారు. కరీంనగర్లో కార్మికుల కోసం ఉచిత వైద్య పరీక్షల ల్యాబోరేటరీని ప్రారంభించిన గంగుల కమలాకర్... కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా... కేవలం రాష్ట్ర ప్రభుత్వమే ఈ పరీక్షలు నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. వ్యాధిని ముందుగా గుర్తిస్తే చికిత్స సులువవుతుందన్న ఆయన... ఆధార్ కార్డు ఉన్న ప్రతి ఒక్క భవన నిర్మాణదారుడికి పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. అందుకోసం తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి 7 ల్యాబ్ లు ప్రారంభించామని ఆయన వివరించారు. కరీంనగర్ ల్యాబ్ లో కరీంనగర్ జిల్లాతో పాటు ఆసీఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు చెందిన కార్మికులకు సైతం పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాలో ఇప్పటి వరకు లక్ష మంది కార్మికులను గుర్తించామని మంత్రి గంగుల అన్నారు. ఇప్పటి వరకు ఎన్రోల్ చేసుకోనివారు త్వరగా నమోదు చేసుకోవాలని చెప్పారు. కార్మికుల నమోదు కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామన్న ఆయన.. ఈ పరీక్షలతో ప్రతి కార్మికుడిపై రూ.15 వేల ఆర్థిక భారం తప్పుతుందన్నారు. కార్మికులకున్న వ్యాధిని నిర్ధారించడం ప్రభుత్వం ప్రథమ కర్తవ్యమని మంత్రి తెలిపారు. రతి కార్మికుని నుంచి శాంపిల్ కలెక్ట్ చేసి పరీక్షిస్తామని చెప్పారు. వ్యాధి నిర్ధారణ అయినవారికి అవసరమైతే అధునాతనమైన వైద్య చికిత్సను అందిస్తామన్న గంగుల... ప్రతి కార్మికుడి పేరుతో హెల్త్ ప్రొ÷ల్ రెడీ చేస్తామన్నారు. కార్మికులు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతిరోజు సుమారు 3,500 శాంపిల్స్ ని కలెక్ట్ చేసి పరీక్షలు నిర్వహిస్తామని మంత్రి వివరించారు.



# ఎన్నికలు ఎప్పుడైనా కాంగ్రెస్‌దే విజయం

### బిఆర్ఎస్‌పై భ్రమలు తొలగి పోయాయి
### కాంగ్రెస్ సీనియర్ నేత శ్రీధర్ బాబు

**కరీంనగర్,మే3(ప్రజామంటలు):** వ్యవసాయంపై ఆధారపడిన కుటుం బాల పరిస్థితి దయనీయంగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇవ్వడంలేదు. రుణమాఫీ చేయలేదు. కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఇందులో భాజపా పాత్ర కూడా ఉందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. తెలంగాణ సమాజానికి భారాస ప్రమాదకరంగా మారిందని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని కాంగ్రెస సీనియన్ నేత శ్రీధర్ బాబు అన్నారు. అన్నదాతలకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా నిలిచిందని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా... బరిలో దిగేందుకు కాంగ్రెస్ సిద్దంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటు వల్ల బాగుపడ్డది ఒక్క కెసిఆర్ కుటుంబమే అని ప్రజలకు కూడా తెలిసిపోయిందని అన్నారు. రైతుల్ని ఆత్మగౌరవంతో బతికేలా చేయాల్సిన ప్రభుత్వం దాన్ని విస్మరించి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను కల్పిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధార పడ్డారు. అది ప్రమాదం అంచున ఉంది. వ్యవసాయాన్ని కాపాడుకోవడం ద్వారా తెలంగాణ సమాజాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. రైతు ఆత్మగౌరవంతో బతికేందుకు కావాల్సిన అన్ని రకాల నిర్ణయాలు తీసుకుంటామన్నారు. రుణమాఫీ, గిట్టుబాటు ధర, పంటలకు బీమాపై టిఆర్ఎస్ అసత్య ప్రచారాలతో కాలం గడుపుతోందని అన్నారు. పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తే రైతులు ఆత్మగౌరవంతో బతుకుతారని,కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని విస్మరించాయని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారి సమస్యలను కాంగ్రెస్ మాత్రమే పరిష్కరిస్తుందిన అన్నారు. భారాస ప్రభుత్వ నిర్లక్ష్యానికి వేలమంది రైతులు, విద్యార్థులు బలయ్యారని అన్నారు. తెరాస, భాజపా మధ్య అవగాహన ఉందని శ్రీధర్ బాబు అన్నారు.



నేడుమహా భాగ్యనగర బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం సామూహిక ఉపనయన కార్యక్రమానికి ఏర్పాట్లు బుధవారం కార్యవర్గ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు విచ్చేసే వటువులకు అందజేసే అన్ని రకాల వస్తువులను సంసిద్ధం చేశారు. ఉచితంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లాల నుండి కార్యక్రమంలో పాల్గొనే వారు రానున్నట్లు కార్యవర్గ బాధ్యులు తెలిపారు.

# వర్షాలతో కల్లాల వద్దనే తడిసిన ధాన్యం

### కాంటాలు ఆలస్యం కావడంతో మరింత నష్టం

**కామారెడ్డి,మే3(ప్రజామంటలు):** రైతులకు అడుగడుగునా కష్టాలు తప్పడం లేదు. ఓ పక్క అకాల వర్షాలు అతలాకుతలం చేస్తుంటే.. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కాంటాల కోసం రైతులు పడిగాపులు పడాల్సి వస్తోంది. రోజుల తరబడి వడ్లు కాంటా పెట్టకపోవడంతో ఆరిన వడ్లు మళ్లీ.. తడుస్తుండడంతో రైతులు అష్టకష్టాలు పడు తున్నారు. కాంటాలు పెట్టించడంలో ఆఫీసర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.రైతులకు ఇబ్బందులు రాకుండా చూస్తున్నామని కామారెడ్డి పౌరసరఫరాల శాఖ ఎండి అభిషేక్ అన్నారు. సెంటర్లు ఏర్పాటుచేసి కాంటాలు పెట్టేలోపే వాన పడడంతో ఇబ్బందులు తలెత్తాయని అన్నారు.. ఈ పరిస్థితుల్లో కొన్ని చోట్ల కాంటాలు పెట్టడం ఆలస్యం అయ్యింది. కాంటాలు చేయటంలో ఎక్కడా ఆలస్యం చేయడం లేదన్నారు. జిల్లాలో యాసంగి సీజన్లో వడ్ల కొనుగోలుకు 346 సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో సొసైటీల ఆధ్వర్యంలో 324, ఐకేపీ ఆధ్వర్యంలో 22 సెంటర్లు ఉన్నాయి. ఇప్పటి వరకు 204 సెంటర్లను ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో సెంటర్లు ఏర్పాటు చేసే నాటికి ముందే రైతులు వడ్లు తెచ్చి కొనుగోలు కేంద్రాల ఆవరణలో ఆరబోశారు. 204 సెంటర్ల మొత్తంలో 9 సెంటర్లలోనే కాంటాలు సరిగా జరుగుతున్నాయి. మిగతా వాటిలో నిర్లక్ష్యం చేస్తు న్నారని రైతులు మండిపడుతున్నారు. బాన్సువాడ, ఎల్లారెడ్డి డివి జన్లలో వరి కోతలు ముందే ప్రారంభించారు. ఈ సారి కామారెడ్డి డివిజన్లో కూడా ముందే మొదలయ్యాయి. ఈ సారి 5 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. కాంటాలు పెట్టిన చోట ఇప్పటి వరకు 109 కేంద్రాల్లో 30,100 మెట్రిక్ టన్నుల వడ్లు కాంటా పెట్టారు.

అయినా లక్షన్నర మెట్రిక్ టన్నులకు పైగా వడ్లు సెంటర్లలోనే కుప్పలుగా ఉన్నట్లు అంచనా. లింగంపేట, నాగిరెడ్డిపేట, రాజంపేట, ఎల్లారెడ్డి, సదాశివనగర్, రామారెడ్డి, భిక్కనూరు, దోమకొండ, నిజాంసాగర్, పిట్లం, మండలాల్లోని సెంటర్లలో వడ్ల కుప్పలు ఎక్కడిక్కడనే ఉన్నాయి. 10 రోజులుగా జిల్లాలో వానలు పడుతుండడంతో కుప్పలు తడిచిపోయాయి.



# బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

### జడ్పీటీసీ గీకురు రవీందర్

**చిగురుమామిడి మే 03 ( ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజక వర్గ స్థాయిలో ఈ నెల 5న, జరిగే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి. గౌరవ శాసన సభ్యులు వొడితెల సతీష్ కుమార్ నేతృత్వములో ఐటి మరియు మున్సిపల్ శాఖా మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా



విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా రేకొండ గ్రామములో సన్నాహక సమావేశములో చిగురుమామిడి జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ మండలం నుండి అన్ని గ్రామాల నుండి 10 వేల మంది తరలిరావాలన్నారు. మహిళలు,యువకులు, రైతులు అధిక సంఖ్యలో కదిలివచ్చి సభను విజయవంతం చేస్తూ మళ్ళీ కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచాలన్నారు. ఈ సన్నాహక సమావేశములో గ్రామ శాఖ అధ్యక్షుడు బిల్లా వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ పిట్టల రజిత, ఎంపిటిసి సభ్యురాలు కొత్తూరి సంధ్య నాయకులు నల్లాల రాజేందర్ రెడ్డి, అల్లెపు సంపత్, మైలారపూ చంద్రయ్య, చాడ వేణుమాధవ్ రెడ్డి, దొడ్ల విజయ, సంగెం శ్రీలత, గడ్డం అనిల్, మోర కొమురయ్య, పిట్టల అంబయ్య, తాటికొండ అభిషేకర్ రెడ్డి, పరిపాటి రవీందర్ రెడ్డి, కంప అశోక్, కలువల సంతోష్, ఆడెపు తిరుపతి, రొంటల శ్రీనివాస్ రెడ్డి, బిల్ల చంద్రా రెడ్డి, కొడముంజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల "వంటా వార్పు"


**ఇబ్రహీంపట్నం మే 03 (ప్రజా మంటలు):** మండలంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ ప్రొబేషనరీ కాలం పూర్తి అయినందున వారిని వెంటనే



రెగ్యులరైజేషన్ చేయాలని నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 6వ రోజు కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఏఖీన్ పూర్‌లో మల్లన్న ఆలయానికి భూమి పూజ

**కోరుట్ల టౌన్ మే 03 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణం లోని విలీన గ్రామం ఏఖీన్ పూర్ లో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న దేవాలయానికి బీఆర్ఎస్ నాయకులు డా. కల్వకుంట్ల సంజయ్ కుమార్ పాల్గొని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో



ఎంపీపీ మారు సాయి రెడ్డి, కోరుట్ల పట్టణ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు అన్నం అనిల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమ్మిది పవన్ మరియు వార్డ్ కౌన్సిలర్లు పేర్ల సత్యం, బద్ది సుజాత మురళి, సాగర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చనిపోయిన రైతు కుటుంబాలకు 5 లక్షల రైతు భీమా

### ప్రొసీడింగ్ అందజేసిన ఎమ్మెల్యే, జెడ్పీ ఛైర్మెన్

**జగిత్యాల మే 03 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల బాలపల్లి గ్రామానికి చెందిన రైతు గాలిపెల్లి ఆనందం ఇటీవల అనారోగ్యంతో మరణించగా 5 లక్షల రైతు



భీమా ప్రొసీడింగ్ ను వారి కుటుంబ సభ్యులకు అందజేసి, అనంతరం పొరండ్ల గ్రామానికి చెందిన రైతు ముద్దం ఆనందం గౌడ్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు ప్రొసీడింగ్ కాపీ అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ ఛైర్మెన్ దావ వసంత సురేష్.

# మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మే 03 (ప్రజామంటలు):** టీఎస్ మార్క్ ఫెడ్ ద్వారా కేడి సీఎంఎస్, ఏఎంసీ జగిత్యాల వారి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ బీట్ బజార్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ ఛైర్మన్ దావా వసంత సురేష్, డిసిఎంసి ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత. అనంతరం 4.5 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ ను పరిశీలించారు. ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.... జగిత్యాల నియోజకవర్గంలో గతంలో 22 వేల ఎకరాలలో పంట సాగు చేస్తే నేడు 63 వేల ఎకరాలలో పంట సాగు, వ్యవసాయ రంగంలో కేసిఆర్ కృషి ద్వారా పంటల విస్తీర్ణం సాధ్యం అయింది. చెక్ డ్యాం ల నిర్మాణం, కాళేశ్వరం, మిషన్ కాకతీయ, 24 గంటల కరెంట్ దేశానికే మార్గదర్శకం.



**రైతు వ్యతిరేక విధానాలు కేంద్రానివి.**

ఎఫ్సిఐ కేంద్ర ప్రభుత్వ సంస్థ తడిసిన ధాన్యం కొనుగోలు విషయంలో బీజేపీ నాయకులు స్పష్టత ఇవ్వాలి. ముఖ్యమంత్రి తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. నేడు ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణకు వలస కూలీలు వస్తున్నారు. నూకల, బియ్యం ఎగుమతుల పై కేంద్రం అంక్షల మూలంగా రైతులకు, వ్యాపారులు నష్టం. మక్కలు ఇతర దేశాల నుండి దిగుమతి వల్ల మక్కలు ప్రభుత్వాలు కొనే పరిస్తితి లేకుండా పోయింది. ముఖ్యమంత్రి రైతు భాందవుడు కాబట్టే రైతుల కోసం మక్కలకు మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ఏర్పాటు. మక్కలకు మద్దతు ధర విషయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ని కోరగానే ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లి మద్దతు ధర 1962 తో కొనుగోలు కేంద్రాల మంజూరుకు చేయటం జరిగింది. జెడ్పీ ఛైర్మెన్ మాట్లాడుతూ....జగిత్యాలకు మూడు కొనుగోలు కేంద్రాలు మంజూరు చేసిన డీసీఎంఎస్ వారికి ధన్యవాదాలు. ప్రకృతి వైపరీత్యాలు వల్ల రైతు నష్టపోతే, ప్రతి పక్షాలు రైతులను మరింత ఆగం చేస్తున్నారు. డబల్ ఇంజన్ పార్టీ గా చెప్పుకొనే నాయకులు రైతులను ఆదుకోవాలి. రైతు పక్ష పాతి ప్రభుత్వం బి అర్ ఎస్ ప్రభుత్వం. డిసిఎంసి చైర్మన్ మాట్లాడుతూ.... దళారుల మాట నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. ఇంకా అవసరం అయితే రైతుల కోరిక మేరకు అదనంగా మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు. నువ్వులు, ఆవాలు, మొక్క జొన్న మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలు సీఎం గొప్ప మనసు కు నిదర్శనం. ప్రకృతి వైపరీత్యాల వల్ల కొంత నష్టం వాటిల్లింది. రైతులు దైర్యం గా ఉండాలని ఆందోళన అవసరం లేదని అన్నారు. రైతులకు అండగా ఉండే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. డిసిఎంసి అద్వర్యంలో జగిత్యాల లో కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించబోతున్నం అని అన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావడం ద్వారా కొనుగోలు చేస్తాం. కొనుగోలులో ఎలాంటి కటింగ్ చేసిన రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలి. రైతులకు మద్దతు ధర కల్పన కోసం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కు ప్రభుత్వం చొరవ తీసుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, ఏఎంసి ఛైర్మెన్ నక్కల రాధ, జెడ్పీటీసీ మహేష్, పాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, రైతు బందు సమితి మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డిసిఒ రామనుజాచార్యులు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, ఏఎంసి వైస్ ఛైర్మన్ అసిఫ్, డిఎం దివ్య భారతి, మార్కెటింగ్ సెక్రెటరీ రాజశేఖర్, డిఎంఒ ప్రకాష్, గుమ్ముల అంజయ్య, పవన్, చిక్కుల భూమయ్య, జంబర్తి శంకర్, ఏఎంసి, ప్యాక్స్ డైరెక్టర్లు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు బి.ఎస్.పి. సంపూర్ణ మద్దతు

**స్టేషన్ ఘన్‌పూర్ మే 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం కేంద్రంగా ఎంపిడిఒ ఆఫీస్ ముందు సమ్మెకు ఉపక్రమించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బిఎస్పి నాయకులు మద్దతు ప్రకటించారు. నియోజకవర్గ ఇన్ చార్జి డా.తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ విద్యార్థులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నియామకాల భరోసా భద్రత ఉందనుకుంటే తెలంగాణ వచ్చి 9 సంవత్సరాలైనా నియామకాల కోసం ఇంకా కొట్లాడటమే సరిపోతుందని వాపోయారు. 2018 నోటిఫికేషన్ ద్వారా నెగటివ్ మార్కుల పరీక్షలో ఉత్తీర్ణులయ్యి ఉద్యోగాలు పొందిన వీళ్లకు 3 సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ నడుస్తుండగా జి.ఓ నంబర్ 26 ను ఆమోదించి మరొక సంవత్సరం ప్రొబేషన్ పీరియడ్ ను పెంచారు కానీ రెగ్యులరైజ్ చేయలేదని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి గడుస్తున్న ఈ ఐదు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ ను కూడా సర్వీస్ లో భాగంగా కలపాలని డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని హెచ్చరించారు. మే 07న తెలంగాణ భరోసా సభ ఉన్నందున ఈ సభకు భావి భారత ప్రధాని బెహన్ జీ కుమారి మాయావతి, తెలంగాణ రాష్ట్ర బహుజన ఉద్యమ రథసారథి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విచ్చేయుచున్నారని అందరు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో



నియోజకవర్గ అధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, సీనియర్ నాయకులు నల్ల రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జిడి యాకోబు, బీవీఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ నీరటి దీపక్ రాజ్, ఎస్.ఎస్.యు. జిల్లా ఇన్చార్జ్ మాదారపు విజయ్, కలకొల రాజశేఖర్ పాల్గొన్నారు.

# కష్టాల్లోనూ అండగా నిలుద్దాం

- ఆత్మీయ సమ్మేళనంలో చిన్ననాటి స్నేహితులు
- ఇందుర్తిలో 1991-92వ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**చిగురుమామిడి మే 03 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991-1992 సంవత్సరాలలో చదువుకున్న పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువుల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాటి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని విద్య నేర్చుకునేందుకు పడిన కష్టాలను పాఠశాల స్థితిగతులను నెమరు వేసుకున్నారు. దాదాపు 31 సంవత్సరాల తర్వాత 70 మంది పూర్వ విద్యార్థులు ఒకే చోట కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. 70 మంది పూర్వ విద్యార్థులను ఏకధాటిపై తీసుకువచ్చిన తోటి స్నేహితులను అభినందించారు. ఉన్నత స్థాయికి చేరిన ఎడవల్లి విజయను గురువులు అభినందించారు. నాడు చదువు చెప్పి తమను ప్రయోజకులను చేసిన గురువులను, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, జై సింగ్, రామభద్రం, మాధవరెడ్డి, వెంకటయ్య, చంద్రయ్య, మసురుద్దీన్, నరహరి లకు పాదాభివందనం చేసి శాలువాలు మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణరావు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ చారి, శ్రీహరి,



పూర్వ విద్యార్థులు నడికొండ తిరుప తిరెడ్డి, అందె పోచయ్య, ఎడవెల్లి విజయ, గునుకుల రవీందర్ రెడ్డి, గట్టు బాబు, పెందొటి రఘునందన చారి, ఆకుల శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, రమాదేవి, స్వరూప, గుర్రం శ్రీనివాస్, లక్ష్మీ,లావణ్య, రాజిరెడ్డి, బైరి శ్రీశైలం, గునుకుల కరుణాకర్ రెడ్డి, సోన్నాయిల స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలు ప్రజల గొంతుకలు

**సికింద్రాబాద్ మే 03 (ప్రజామంటలు):** అటు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ, ప్రజాస్వామ్య పరిరక్షణకు, సమాజ హితం కోరుతూ నిరంతరం తన వంతు బాధ్యత నిర్వర్తించే పత్రికలు ప్రజల గొంతుకలు అని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, బీజేపీ నాయకులు పొట్లకాయల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా పత్రికల యాజమాన్యాలు, పాత్రికేయులకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. రాత్రి, పగలు తేడా లేకుండా అనుక్షణం ప్రజల పక్షాన ఉంటూ, ప్రభుత్వాలను జాగృతం చేసే పత్రికలు లేకపోతే, పరిస్థితి మరోలా ఉండేదన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైన విలేఖరుల కష్ట, నష్టాలను గుర్తించి స్పందించాలని, వారికి కనీస వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్లు కోరారు.



# ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక...!!

లక్షల తుపాకులకు
అణుబాంబులకు
భయపడను నేను కానీ
ఒక వార్త పత్రికకు భయపడుతా...
ప్రపంచ విజేత నెపోలియన్
లోకంలో జరిగే ఎన్నో సంఘటనలు నేడు ప్రజల వరకు చేరువకావడానికి కారణం




విలేకరులు "ప్రజలకు" నిజాలు తెలపాలని తపన పడే నా తోటి పత్రిక "విలేకరులకు" నాయొక్క అభినందనలు తెలుపుతూ...
"ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు"

మీ....
ముత్తోజు అజయ్ కుమార్
'ప్రజామంటలు తెలంగాణ జాతీయ దినపత్రిక' రిపోర్టర్
వేలేరు మండలం

# జనగామ 27 వార్డులో కంటి వెలుగు

**జనగామ మే 03 (ప్రజామంటలు):** జనగామ పట్టణం 27 వార్డులో కంటి వెలుగు ప్రోగ్రాం ప్రారంభమైంది. నేటి నుండి ఐదు రోజుల వరకు కంటి వెలుగు ఉంటుందని శని ఆదివారాలు సెలవు అని 18 సంవత్సరాల పైబడి వారికి




మాత్రమే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. బుధవారం 83 మందికి కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, డాక్టర్ రఘు వంశీ డాటా ఎంట్రీ పాండరీ, గణేష్, శ్రీదేవి, ఏఎన్ఎం ఉపేంద్ర, ఆశా వర్కర్స్ లు సుజాత, రాజమణి, ఉమారాణి పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయ శంకుస్థాపన


**కోరుట్ల రూరల్ మే 03 (ప్రజామంటలు):** కోరట్ల రూరల్ మండలం చిన్న మెట్ పల్లి గ్రామములో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ



నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. గౌడ సంఘం అధ్యక్షులు మోత్కూరు సత్యం గౌడ్, ఉపాధ్యక్షులు గడ్డం రమేష్, సర్పంచ్ నూతపల్లి గంగరాజు ముత్తయ్య, ఉపసర్పంచ్ మారు శ్రీనివాస్, ఎంపీటీసీ విజయ్, పిఎసిఎస్ చైర్మన్ బండి భూమయ్య గౌడ్, సంఘ కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**మహాదేవపూర్ మే 03 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఇటీవల పెండిల్లు చేసుకున్న ఆడపిల్లల తల్లిదండ్రులకు



ప్రభుత్వం తరఫున 29 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఒక లక్ష నుట పదహారు రూపాయల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎంపీపీ బి. రాణి బాయ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య తాహసిల్దార్ మాధవి పాల్గొన్నారు.

## తిప్పన్నపేట లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, జెడ్పీ ఛైర్మెన్

**జగిత్యాల మే 03 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండల తిప్పన్నపేట్ గ్రామంలో జిల్లా పరిషత్ నిదులు 20 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ ఛైర్మెన్ దావా వసంత. అంతకుముందు భారతరత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్మెన్ మాట్లాడుతూ.... 90



లక్షలతో గ్రామంలో గచ్చు మాటు చెక్ డ్యాం నిర్మాణం. 120 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేయటం జరిగింది. రైతులు మరణిస్తే కుటుంబం రోడ్డు పైన పడకుండా 5 లక్షల భీమా అందనేయతం గొప్ప విషయం. కుల, మత భేదం లేకుండా నేరుగా రైతు బందు పథకం అమలు. కేసిఆర్ కిట్ ద్వారా దాదాపు 5 లక్షల నిదులు గ్రామానికి రావడం జరిగింది. తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగింది. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మవద్దు అని రైతులకు ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిబిసి ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ ములసాపులక్ష్మి, ఏఎంసి ఛైర్మెన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, పాక్స్ ఛైర్మెన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, మాజీ జెడ్పీటీసీ ఎల్లా రెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ రామానుజాచార్యులు, డిఈ మిలింద్, ఏఈ రాజ మల్లయ్య, పాక్స్ డైరెక్టర్ పోచమల్లు, మాజీ వైస్ ఎంపీపీ గంగం మహేష్,వార్డు మెంబర్లు సత్తయ్య, రాజన్న, లక్ష్మి, వజ్రమ్మ, శేఖర్, శిరీష, నాయకులు ములసాపు మహేష్, లైషెట్టీ శేఖర్, గంగన్న, చందు, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 40 వేలు ఇవ్వాలి

### గజ్జల స్వామి డిమాండ్

**జగిత్యాల / పెగడపెల్లి మే 03 (ప్రజామంటలు):** ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలకు వరి, మొక్క జొన్న, నువ్వు, మామిడి పంటలు దెబ్బతిన్నాయని, అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 40 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు గజ్జల స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో బుధవారం నందగిరి, రాంబద్రుని పల్లె, ఎల్లాపూర్ పెగడపల్లి తో తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గజ్జల స్వామి రైతులతో కలిసి సందర్శించారు. పెగడపల్లి గ్రామంలో ఐకెపి సెంటర్లో వడ్లు, వరికి జరిగిన నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకొని సంబందిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నష్టపరిహారం తక్షణమే ప్రభుత్వం ఎకరాకు 40000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు అరబెట్టిన వడ్లను పరిశీలించి కష్టాలు తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన ఉండి న్యాయం జరిగేవరకు పోరాడుతుందని స్వామి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాళ్ల నంది రెడ్డి,అయితవేని కొమురయ్య, కొండయ్య, రంగు మహేందర్, రవి, గంగయ్య, శేఖర్, రంగు శ్రీశైలం, దామోదర్, రాజయ్య, మాజీ సర్పంచ్ ఎద్దు భూమయ్య, కొమురయ్య, పరశు రాం, లక్ష్మణ్, రాజు, మల్లేశం, శ్రీనివాస్, వెంకయ్య, కుమార్, ఎంపీటీసీ అంజయ్య పటేల్ సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, సుంకరి రవి, తౌటు గంగాధర్, రైతులు నెల్లి వీరమల్లు, అరకుట్ల కనకయ్య, రాజయ్య, సత్యనారాయణ రెడ్డి, మతమల్ల మల్లయ్య, తదితరులున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల్ని ఆదుకోవాలి

### తెజస రాష్ట్ర నాయకులు కంతి మోహన్ రెడ్డి డిమాండ్

**మెట్టుపల్లి మే 03 (ప్రజామంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాల్ని క్రమబద్ధీకరించి ఆదుకోవాలని తెలంగాణ జన సమితి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మెట్ పల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె




చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల్ని కలిసి వాళ్ళకి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రెండు సంవత్సరాలు మాత్రమే ఉండాల్సిన ప్రోభేషనరి కాలాన్ని కేసీఆర్ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల దాకా పొడిగించడం దారుణం అన్నారు. గ్రామ పంచాయతీ లోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి చెందిన వివిధ పనులన్నింటిని వెట్టి చాకిరీ కన్నా హీనంగా చేస్తున్న జూనియర్ కార్యదర్శుల్ని వెంటనే ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తూ జీవో జారీ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్, జిల్లా విద్యార్థి సమితి అధ్యక్షుడు జిల్లాపెల్లి దిలీప్, నాయకులు బొడ్డు సుధాకర్, రంజాన్, మురళి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భంలో ఇటుక గోడలు

- ఔత్సాహిక పురావస్తు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి

జనగామ మే 03 (ప్రజామంటలు): జనగామ జిల్లాలో ప్రతి రెండు గ్రామాల మధ్యన ఒక బృహ శిలాయుగం నాటి స్మశాన వాటిక శాతవాహన కాలం నాటి ఆవాస ప్రాంతాలు ఉన్నాయని, వాటితో పాటు బౌద్ధ చారిత్రక ఆధారాలు కూడా కనిపిస్తున్నాయని చరిత్ర



పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. ఈవిశషయం జనగామలో బుధవారం వెల్లడించారు. గతంలో ఇదే పరిశోధకుడు జనగామ జిల్లాలో గూడూరు, తాటికొండ గ్రామాల్లో బౌద్ధ స్తూపాలను కనుగొన్నారు. ఇప్పగూడెంలో బుద్ధుడి విగ్రహము, వజ్రాయాన బౌద్ధ తార విగ్రహాన్ని కనుగొన్నారు. ప్రపంచానికి శాంతి సందేశం అందించిన బుద్ధుడి యొక్క చారిత్రక ఆధారాలు తెలంగాణలో అనేక చోట్ల వెలుగు చూస్తున్నాయి. బచ్చన్నపేట మండలం కొన్ని గ్రామంలోని గజగరిగుట్ట దిగువన పాటిగడ్డ మట్టిదిబ్బల కింద శాతవాహన కాలం నాటి ఇటుక గోడల నిర్మాణాలను గుర్తించారు. రైతులు ఆ ప్రాంతాన్ని సాగు లోకీ తేవడంతో ఇటుక గోడల వరుస వెలుగు చూసింది. ఆనవాళ్లు ఉన్నాయి. ఈ ఇటుక గోడలకు దిగువన చేతిలో ఇమిడే పరిమాణంలో ఉన్న రాళ్లను పేర్చారు. ఆ తర్వాత ఇటుకలను పేర్చి నిర్మాణం చేశారు. ఈ నిర్మాణానికి సంబంధంగా ఉండి ఇటుక ముక్కలతో ఒక పొడవైన వరుస ఉంది. ఉపరితలంలో ఆ కాలంనాటి బౌద్ధ స్తూప నిర్మాణానికి సంబంధించిన శిలలు, సున్నపురాయి కనిపించాయి. ఇటుక గోడల నిర్మాణాలు వెలుగు చూడటం తెలంగాణలో అరుదుగానే చెప్పాలి. శాతవాహనుల కాలం నాటి మట్టితో తయారు చేసిన టైల్స్ అధిక సంఖ్యలో కనిపిస్తున్నాయి. గజగిరిగుట్ట పై భాగంలో బౌద్ధ స్తూపం ఉంది. స్తూపం చుట్టూ కొండవాలు అంచున భిక్షకులు పడిపోకుండా ఉండడానికి వీలుగా రాతి వరస ఉంది. ధాన్యం నిలువ చేసుకునే పెద్ద పెద్ద మట్టి పాత్రలు నీటిని నిలువ చేసుకునే పాత్రలు మట్టి పల్లాలు కుండలు విరివిగా లభిస్తున్నాయి. కుండలు తయారు చేసేటప్పుడే వేసిన రంగులతో ఉన్న పాత్రలు కుండలు తయారు చేసిన తర్వాత రంగులు వేసిన నల్ల రంగు పాత్రలు ఇక్కడ లభించాయి. బర్మా దేశంలో కనిపించిన మట్టి ముద్రను పోలిన ఒక ముద్ర గజగిరి గుట్ట వద్ద లభించింది. ఈ ముద్ర శ్రీలంక బర్మా మొదలైన దేశాలతో ఉన్న వాణిజ్య సంబంధాలను తెలియజేస్తున్నది.

కే. పుల్లారావు పురావస్తు త్రవ్వకాలు జరిపినప్పుడు లభించిన ఒక పూస శ్రీలంకలో లభించే పూసలని వారు తెలియజేశారు. గజగిరిగుట్ట కేంద్రంగా మధ్య శిలాయుగం నుండే అనగా సుమారుగా పది వేల ఏళ్ల నుండే ఆదిమానవుల అడుగుజాడలు కనిపిస్తున్నాయి . ఇక్కడ లభిస్తున్న సూక్ష్మరాతి పనిముట్లు అందుకు సాక్ష్యంగా ఉన్నాయి. కొత్త రాతియుగం నాటి రాతి పనిముట్లైన రాతిగొడ్డళ్లు, గోకుడు రాళ్లు, ధాన్యం నూరుకునే రోలు బండలు, రాతిరోకల్లు, దంపుడు రాళ్లు, నూరుడు రాళ్లు, వడిసెలరాళ్ళు అనేక సంఖ్యలో పరిశోధకుడు సేకరించారు. గుట్టపై రాతి పనిముట్లు





నూరుకునే గ్రూవ్స్ ఉన్నాయి చాల్కొలిథిక్ యుగం నాటి రాగి కడియం ఇటీవల వెలుగు చూసింది. ఎరుపు తెలుపు రంగుల్లో ఉన్న రాతి పూసలు, దంతపు పూసలు, మట్టి పూసలు, రాతి గోలీలు, మట్టి గోలీలు, దారాన్ని చుట్టే మట్టి కండెలు, మట్టి బిల్లలు, రంధ్రం ఉన్న మట్టి బిల్లలు, శివలింగ ఆకృతిలో ఉన్న పనిముట్టు ఇలా అనేకం ఇక్కడ లభిస్తున్నాయి. కొన్నె గజగిరిగుట్ట రామచంద్రపూర్ ఎలుకలగుట్ట కేంద్రంగా సుమారుగా 2000 సమాధులు ఉండవచ్చు. వీటిలో నిలువురాళ్ల సమాధులు, గుంత సమాధులు, గూడు సమాధులు, రంధ్రం ఉన్న గూడు సమాధులు, బంతిరాళ్ల సమాధులు డోల్మెన్ రాకపు సమాధులు ద్వివలయ రాక్షస గుళ్ళు, ఎలుకలగుట్టపై డోల్మెన్ సమాధులు ఉన్నాయి. వీటిలో కుండ సమాధులు కూడా ఉన్నాయి. పురావస్తు శాఖ గజ్జగిరిగుట్టను రక్షిత ప్రాంతంగా గుర్తించాలి. ఇక్కడ త్రవ్వకాలు చేపట్టి చారిత్రక విశేషాలను తెలియజేయాలని రత్నాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**ఎల్కతుర్తి మే 03 (ప్రజామంటలు):** మండలంలోని దామెర గ్రామంలో ఐకెపి సెంటర్ కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం తమ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఐకెపి ప్రతినిధులు రైతుల ధాన్యాన్ని తూకం వేయకుండా, రసీదులు ఇవ్వకుండా గన్నీ సంచులు మాత్రమే ఇచ్చి, రైతులని నేరుగా రైస్ మిల్లు వద్దకు పంపి మిల్లర్ తూకంతో అప్పగించాలని సూచిస్తున్నారని రైతులు తెలిపారని అన్నారు. మిల్లరు క్వింటాకు 10 కేజీల చొప్పున తడిసిన ధాన్యానికైనా, తడవని ధాన్యానికైనా ఒకే రీతిలో తరుగుదల పేరుతో తూకం తగ్గించి తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన క్వింటాకి 250 రూపాయలతో పాటు రవాణా చార్జీలు హమాలీ ఇతర చార్జీలతో సహా రైతు నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. దీనిపై స్పందించిన రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చంద్రరావు మాట్లాడుతూ%ా%. వ్యవసాయ మార్కెట్లలో పంటలు విక్రయించుకునే రైతులను దళారులు మోసం చేస్తున్నారని ఆ దళారుల మోసాల బెడద నుండి రక్షించేందుకే ప్రభుత్వం ఏ ఊర్లో పండించుకున్న ధాన్యాన్ని అదే ఊర్లో ఏజెన్సీల ద్వారా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి ఎలాంటి ఖర్చులు లేకుండా రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని చెప్పి ప్రారంభించిన పంట సేకరణ కొనుగోలు కేంద్రాలు ఈనాడు మార్కెట్లో దళారులు రైతాంగాన్ని దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తినారు. ప్రభుత్వ యంత్రాంగమైనా వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ పంచాయతీరాజ్ శాఖ, సివిల్ సప్లై శాఖ ఏ అధికారులు కూడా ఈ దోపిడీపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం రైతాంగాన్ని గాలికి వదిలేయడం అంటే ఈ కొనుగోలు విధానానికి ఒక చట్టబద్ధత లేకపోవడం రెచ్చిపోతున్నారని అన్నారు. ఈ విధంగా జరిగే దోపిడీ సుమారు 50 లక్షల టన్నుల ధాన్యం సేకరణలోనే ఒక వెయ్యి కోట్ల మీద రైతులు నష్టపోతున్నారంటే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు విధానం ఎంత లోపబోయిష్టంగా ఉందో తేటతెల్ల మవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకొని తడిసిన రైతుల మొత్తం ధాన్యమును ఎలాంటి తరుగుదల పేరుతో



దోపిడీ చేయకుండా తీసుకునేటట్లు ఆదేశాలు ఇచ్చి రైతుల ఖాతాలలో డబ్బులు వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఇటీవల వడగళ్ల వానతో నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు పదివేల రూపాయలను కూడా తక్షణమే రైతాంగానికి అందించి ఆదుకొని ప్రభుత్వం తన బాధ్యతను చాటుకోవాలని లేనియెడల రైతుల ఆక్రోశాన్ని ప్రభుత్వం చురగునాల్సి ఉంటుందని తెలంగాణ రైతు సంఘం హెచ్చరిస్తున్నది. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్, నాయకులు రాజు మహేందర్, రైతు నాయకులు సాంబరాజు, సురేష్, రాకేష్ రాజు పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ఉపాధ్యాయ నియామకాలు

# చేపట్టి బదిలీలు, ప్రమోషన్లు ఇవ్వాలి

- వేసవిలోనే డీఎస్సీ నిర్వహించాలి

**జనగామ మే 03 (ప్రజామంటలు):** డీఎస్సీ నిర్వహించి పాఠశాలల్లో ఖాళీలను భర్తీచేయాలని, ఉపాధ్యాయుల బదిలీ, ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే నిర్వహించాలని టిపిటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జనగామలోని టిపిటీఎఫ్ కార్యాలయం ఉమాపతి భవన్ లో జరిగిన కార్యకర్తల సమావేశానికి అశోక్ కుమార్ ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడుతూ.... ప్రభుత్వం డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించి గత సంవత్సరం 2022 జూన్ లో టెట్ నిర్వహించిన కానీ సంవత్సరం గడచినా డీఎస్సీ జాడలేదన్నారు. ఈ వేసవి సెలవుల్లోనైనా డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలల్లో అనేక ఖాళీల వల్ల భోధన, పర్యవేక్షణ కుంటుపడి విద్యాప్రమాణాలు దెబ్బతింటున్నాయని, బదిలీ ప్రమోషన్ల పై కోర్టులో ఉన్న స్టే ఎత్తివేయడానికి ప్రభుత్వం చొరవ చూపి వేసవి లోనే బదిలీలు, ప్రమోషన్ల, నియామకాలు చేపట్టి విద్యాప్రమాణాలు పెంపుదలకు కృషి చేయాలన్నారు. అప్ గ్రేడ్ చేసిన పండిట్, పిఇటి (స్కూల్ అసిస్టెంట్ భాషలు మరియు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడుకేశన్) పోస్టులు కూడా ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలన్నారు. కామన్ సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి మండల విద్యాధికారి, జె




ఎల్, డైట్ లెక్చరర్ పోస్టులకు ప్రమోషన్లు కూడా ఇస్తే విద్యారంగం బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. లక్ష్మయ్య, ఎన్.ఎన్. రాజు, జిల్లా నాయకులు కే. శ్రీరామ్, యం.డి. అంకుష్, వై. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ దవాఖానలో తప్పిపోయిన బాలుడు

### సెక్యూరిటీ చొరవతో తల్లికి అప్పగింత

**సికింద్రాబాద్ మే 03 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి లో ఓ బాలుడు తప్పిపోగా, సెక్యూరిటీ సిబ్బంది ప్యారెంట్స్ కోసం వెతికి, తిరిగి సదరు బాలుడిని తల్లికి అప్పచెప్పిన సంఘటన ఇది...వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ కు చెందిన మాధవి అనారోగ్యంతో భర్త గంగాధర్, కుమారుడు సాత్విక్ (6) తో కలసి ఈనెల 1న గాంధీ ఆసుపత్రికి వచ్చి,





గైనకాలజీ డిపార్ట్ మెంట్ లోని ఎంఐసీయూ వార్డులో అడ్మిట్ అయింది. అయితే మంగళవారం అర్ధరాత్రి బాలుడు సాత్విక్ ఒంటరిగా ఆసుపత్రి ఆవరణలో తిరుగుతుండగా జీడీఎక్స్ సెక్యూరిటీ సిబ్బంది గమనించి గార్డు రూమ్ కు తీసుకొచ్చారు. బాలుడు వివరాలు సరిగా చెప్పకపోవడంతో సెక్యూరిటీ ఆసుపత్రిలో బాలుడి ప్యారెంట్స్ గురించి వెతికారు. తీవ్ర అనారోగ్యంతో వార్డులో ట్రీట్మెంట్ తీసుకుంటున్న భార్య వద్ద లేకుండా, బయటకు వెళ్ళిన భర్త గంగాధర్ కుమారుడిని విడిచివెళ్ళినట్లు సిబ్బంది విచారణలో వెల్లడైంది. చివరికి బాలుడు సాత్విక్ ను తల్లి దగ్గర కు తీసుకెళ్ళిన సెక్యూరిటీ బుధవారం మధ్యాహ్నం ఆమెకు అప్పగించారు. అయితే సదరు బాలుడు తల్లి దగ్గర ఉండకుండా, తిరిగి సెక్యూరిటీ క్యాబిన్ వద్దకు వచ్చి ఉంటుండంతో సిబ్బంది చేరదీసి, భోజన ఏర్పాట్లు చేశారు. మరోవైపు తీవ్ర అనారోగ్యంతో అబ్జర్వేషన్ వార్డులో ట్రీట్మెంట్ తీసుకుంటున్న తల్లి మాధవి దగ్గర కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో ఆసుపత్రి పేషంట్ కేర్ సిబ్బంది ఆమెకు సపర్యలు చేస్తున్నారు.

## విద్యుత్ భద్రతా వారోత్సవాల అవగాహన సదస్సు

**కోరుట్ల టౌన్ మే 03 (ప్రజామంటలు):** విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా కోరట్ల పట్టణం లోని లిటర్ ఫ్లవర్ స్కూల్లో అవగాహనా సదస్సు మెట్పల్లి, డీఈ తిరుపతి మరియు ఎంఆర్టి డిఓ రవీందర్ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...



రోజు రోజు కు విద్యుత్ వినియోగం పెరుగుతుందని వేసవి కాలంలో విద్యుత్ ఉపయోగం చాలా ఉంటుందని దానిని పొదుపుగా వాడుకోవాలని వినియోగదారులు తమ గృహాలల్లో మంచి విద్యుత్ ఉపకారణాలు వాడాలని అలాగే ఉద్యోగులు విద్యుత్ ఉపకారణాల మరియు ఇండ్లలో వినియోగదారులు తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి అవగాహన కల్పించాలని సూచించారు. ఉద్యోగులు కూడా భద్రతా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా రైతులు వ్యవసాయ పనులకు పొలాల్లోకి వెళ్ళినప్పుడు జాగ్రత్త వహించి విద్యుత్ పనులు చేసుకోవాలని ఎక్కడైనా ప్రకృతి వైపరిత్యాల వల్ల స్తంబాలు విరిగినా వైర్లు తెగినా వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలిజెయాలని రైతులు ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల దృష్ట్యా వాటిని తాకరాదని అవగహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో టౌన్ మరియు రూరల్ ఉద్యోగులు, మేడిపల్లి, కథలాపూర్ మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరామర్శ

కోరుట్ల టౌన్ మే 03 (ప్రజామంటలు): కోరట్ల నియోజకవర్గంలో వడగళ్ళ వానలకు పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన వైయస్సార్ తెలంగాణ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ చెదలు సత్యనారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేసీఆర్ మొన్న వరంగల్ జిల్లాలో సుడిగాలి పర్యటన చేసి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల



రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తానని రైతులను బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారని కానీ ఇప్పటివరకు దాని ఊసే లేదని పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలని పంట నష్ట పోయిన రైతులకు డబ్బులు వెంటనే వారి అకౌంట్లో వేయాలని, నిన్న తడిసిన ధాన్యాన్ని కొంటామని ప్రకటన చేసినారు. ప్రకటనలు చేయడం వరకేనా?! లేక రైతులకు ఏమైనా చేసేది ఉందా?! లేదా మాట మీద నిలబడే ధైర్యం ఉంటే వెంటనే రైతులకు పంట నష్టపరిహారం కింద 50 వేల రూపాయలు ఇవ్వాలని నిన్న ప్రకటించిన మాట మీద నిలబడితే వెంటనే తడిసిన దాన్యాన్ని కూడా కొనాలని ప్రభుత్వం మీన, మేశాలు లెక్కిస్తూ ఇంకా ఆలస్యం చేస్తే ఉన్న ధాన్యం కూడా నష్టపోయే పరిస్థితి ఉంది కాబట్టి వెంటనే అట్టి ధాన్యాన్ని కొనుగోలు చేసి ఏదైనా నష్టం వాటిలినచో అట్టి నష్టాన్ని కూడా ప్రభుత్వమే భరించి రైతులను ఆదుకోవాలని ,రైతుల కష్టాలు మాటలలో చెప్పలేని విధంగా ఉన్నాయని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరచి మానవతా దృక్పథముతో రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## పుష్ప-2 ఆడియోకి భారీ డిమాండ్

### 65 కోట్లకు కొనుగోలు చేసిన టీ సిరీస్

బన్నీ, సుక్కు కాంబోలో తెరకెక్కిన 'పుష్ప' ఎంత పెద్ద సంచలనం సృష్టించిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తొలిరోజు నుంచి బాక్సాఫీస్ దగ్గర కాసుల వర్షం కురిపించింది. ఇక ఎలాంటి అంచనాల్లేకుండా హిందీలో విడుదలై అక్కడ కూడా కలెక్షన్ల సునామీ సృష్టించింది. హిందీ బెల్ట్‌పై వంద కోట్ల బొమ్మతో బన్నీ తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్నాడు. ప్రస్తుతం పుష్ప-2పై టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్ ప్రేక్షకులు కూడా తీవ్ర ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను వచ్చే ఏడాది ప్రథమార్థంలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. షూటింగ్ దశలో ఉండగానే పుష్ప సీక్వెల్ కోసం పలువురు బడా సంస్థలు కోట్లల్లో ఆఫర్ చేస్తున్నారట. అంతేకాకుండా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ హక్కులకు భారీ డిమాండ్ ఏర్పడుతుందట. తాజాగా ఈ సినిమా ఆడియో హక్కులకు సంబంధించిన వార్త హల్ చల్ చేస్తుంది. ప్రముఖ ఆడియో సంస్థ టీ-సిరీస్ పుష్ప-2 ఆడియో హక్కులను దాదాపు రూ.65 కోట్ల పెట్టి కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది. ఇండియన్ సినిమా చరిత్రలోనే ఇంత పెద్ద మొత్తంలో ఓ ఆడియో హక్కులు అమ్ముడవడం ఇదే తొలిసారి.ఇక పుష్ప-1 పాటలు ఏ రేంజ్‌లో ఊపాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఆల్బమ్‌లోని అన్ని పాటలు చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. అన్ని భాషల్లో కలిపి 1 బిలియన్ వ్యూస్‌ను రాబట్టాయి. ఈ క్రమంలోనే టి-సిరీస్ సంస్థ ఇంత పెద్ద మొత్తంలో ఆడియో రైట్స్‌ను కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ బన్నీ ఫ్యాన్స్ మాత్రం పుష్ప-2 విషయంలో తగ్గేదేలే అంటున్నారు. ఇక సెకండ్ పార్ట్‌తో అందరిలోనూ ఎక్కడలేని అంచనాలు నెలకొన్నాయి. దానికి తోడు ఇటీవలే రిలీజైన ఫస్ట్‌లుక్ పోస్టర్, టీజర్ అంచనాలను అమాంతం పెంచేశాయి. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కిన 'పుష్ప' చిత్రం రిలీజైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్ విజయం సాధించింది. మైత్రీ సంస్థ నిర్మించిన ఈ చిత్రంలో బన్నీకు జోడీగా రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది. మలయాళ స్టార్ హీరో ఫాహద్ ఫాజిల్ ప్రతినాయకుడి పాత్రలో నటించాడు. ఇక ఈ సినిమాలోని డైలాగులు, మేనరిజమ్స్ ,పాటలు ప్రపంచ వ్యాప్తంగా బాగా పాపులర్ అయ్యాయి. సినీ సెలబ్రెటీల నుండి క్రికెటర్స్, రాజకీయ నాయకుల వరకు ప్రతి ఒక్కరు ఈ సినిమా డైలాగ్స్, హూక్ స్టెప్స్‌ను రీల్స్‌గా చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## విజయ్ దేవరకొండ 12వ చిత్రం

### పోలీస్ అధికారి పాత్రలో రౌడీహీరో

రౌడీ హీరో విజయ్ దేవరకొండ 12వ చిత్రం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. 'మళ్లీ రావా', 'జెర్సీ' వంటి హిట్ చిత్రాల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ చిత్రం ఉండబోతుందని తెలుపుతూ.. ఇంతకు ముందే ఓ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ పోలీస్ అధికారిగా కనిపించారు. అంటే తన కెరీర్‌లో ఫస్ట్ టైమ్ విజయ్ దేవరకొండ ఈ సినిమాలో పోలీస్ అధికారి పాత్ర చేయబోతున్నాడనేది ఇప్పటికే మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. తాజాగా చిత్రాన్ని మేకర్స్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధినేత ఎస్.రాధాకృష్ణ(చినబాబు) తన చేతుల మీదుగా స్క్రిప్ట్‌ని చిత్ర బృందానికి అందజేశారు. ముహూర్తపు షాట్‌కి ప్రగతి ప్రింటర్స్ ఎండీ పరుచూరి మహేంద్ర కెమెరా స్విచాన్ చేయగా, హానరరీ కౌన్సిల్ జనరల్ ఆఫ్ సౌత్ కొరియా చుక్కపల్లి సురేష్ క్లాప్ కొట్టారు. ఈ ప్రారంభోత్సవంతో పాటు చిత్రానికి సంబంధించిన చాలా విషయాలను మేకర్స్ రివీల్ చేశారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్ర విశేషాల్లోకి వెళితే.. ఇప్పటికే పలు ప్రాజెక్టులతో క్షణం తీరికలేని తారగా మారిపోయిన శ్రీలీల.. ఈ చిత్రంలోనూ హీరోయిన్‌గా సెలక్ట్ అయింది. ప్రస్తుతం శ్రీలీల పవన్ కల్యాణ్, మహేష్ బాబు, బాలకృష్ణ, రామ్, నితిన్, వైష్ణవ్ తేజ్ వంటి వారి చిత్రాలలో నటిస్తోంది. ఇప్పుడు విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో తెరకెక్కతోబోన్న ఈ ప్రాజెక్ట్‌లో సైతం ఆమెనే హీరోయిన్. చిత్ర ప్రారంభోత్సవానికి కూడా ఆమె హాజరైంది.ఇంతకు ముందు గౌతమ్ తిన్ననూరి 'జెర్సీ' చిత్రానికి సంగీతం అందించిన అనిరుధ్‌ఈ చిత్రానికి కూడా సంగీతం అందించబోతున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. స్పై థ్రిల్లర్‌గా తెరకెక్క నున్న ఈ చిత్రంతో అనిరుధ్ ఎటువంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తాడో చూడాల్సి ఉంది.ఈ చిత్ర ప్రారంభోత్సవం లోనే.. సినిమా రెగ్యులర్ షూట్ ఎప్పుడు మొదలవుతుందనే విషయాన్ని మేకర్స్ స్పష్టం చేశారు. జూన్ నుంచి ఈ సినిమా సెట్స్‌పైకి వెళుతుందని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'ఖుషి' సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అలాగే శ్రీలీల కూడా ఇప్పుడు బిజీ హీరోయిన్. జూన్‌లో ప్రారంభమయ్యే రెగ్యులర్ షూట్‌లో విజయ్, శ్రీలీల కాంబినేషన్‌లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు.




## కొండగట్టులో సస్పెన్స్ థ్రిల్లర్ షూటింగ్...

◆ **ప్రారంభించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**మాల్యాల మార్చి 3 (ప్రజా మంటలు):** కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో బుధవారం ఓ క్రైం సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా షూటింగ్ ను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. జమ్మికుంటకు చెందిన దర్శకుడు గౌతమ్ కృష్ణ, నిర్మాత సతీష్ లు అమ్మ బ్యానర్ లో నిర్మిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా ముహూర్తం కొండగట్టులో చేపట్టగా, ఎమ్మెల్యే క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సినిమాలో ఎమ్మెల్యే తనయుడు సుంకె దీక్షిత్ ఏసీపీ క్యారెక్టర్ లో హీరో, హైదరాబాద్ కి చెందిన నవ్యశ్రీనివాస్ హీరోయిన్ గా చేస్తున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే రవిశంకర్ కుటుంబ సభ్యులతో పాటు, సినిమా యూనిట్ సభ్యులందరూ.. అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సుదర్శన్, జనగాం శ్రీనివాస్, ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరిండేంట్ సునీల్, మాజీ డైరెక్టర్ కొంక నర్షయ్య, తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ వచ్చాక సినిమా రంగానికి ప్రోత్సహం...**

తెలంగాణ ఏర్పడి, కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక సినిమా రంగానికి ప్రోత్సహం కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే రవిశంకర్ పేర్కొన్నారు. ఇంతకు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు కేవలం ఆంధ్ర ప్రాంతంకు చెందినవారే కళాకారులు ఎక్కువగా ఉండేవారని, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహంతో ఏంతో మంది గ్రామీణ ప్రాంతాల



నుంచి సైతం కమెడీయన్లు, హీరో, హీరోయిన్స్ బయటకు వస్తున్నారని అన్నారు. ఇటీవల 'బలగం', తదితర చిన్న సినిమాలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం నిదర్శనం అన్నారు.

## రెండు వేరు వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

◆ **ఇద్దరికి గాయాలు**

**హుజురాబాద్ మే 03 (ప్రజామంటలు):** హుజురాబాద్ పట్టణంలో బుధవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....



హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద బుధవారం తెల్లవారుజామున వరంగల్ నుండి కరీంనగర్ వైపు వేగంగా వెళుతున్న కారు (టిఎస్ 03 ఎఫ్ఏ 8236) ముగ్గురు వ్యక్తులను ఢీకొంది. ఈ సంఘటనలో హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న నల్గొండ సమ్మక్క (55) అక్కడికక్కడే మృతి చెందగా, మరో కార్మికురాలు రాచపల్లి రాజేశ్వరి, బుర్ర భాస్కర్ గౌడ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 108 లో వైద్య చికిత్స నిమిత్తం తరలించగా ప్రథమ చికిత్స అనంతరం రాజేశ్వరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆమెను వరంగల్ ఏకశిలా ఆసుపత్రికి తరలించారు. కాగా వరంగల్లో ఆమె చికిత్స పొందుతున్న ఆసుపత్రికి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సందర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. అజాగ్రత్తగా నడిపిన కారు డ్రైవర్ అల్లెపు రాజేష్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు సమ్మక్కకు భర్త యాదగిరి, కూతురు



రజితలు కలరు.

**మరో సంఘటనలో....**

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ కెనాల్ వద్ద శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన దగ్గు కిషన్ రావు అనే వ్యక్తి రోడ్డు దాటుతుండగా ఐచర్ వ్యాన్ (టిఎస్ 03యూసి 3555) వెనక నుండి ఢీకొనడంతో తీవ్ర గాయాలైన కిషన్ రావు మృతి చెందాడు. కాగా వ్యక్తి మృతికి కారణమైన వ్యాన్ డ్రైవర్ మక్కల బిక్షపతి పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దళితబంధు అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలేవి..?

◆ **మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష**

◆ **దళిత ద్రోహి సీఎం కేసీఆర్ అంటూ మండిపాటు**

సికింద్రాబాద్ మే 03 (ప్రజామంటలు): దళిత బంధు పథకంలో లబ్దిదారుల నుంచి డబ్బులు వసూలు చేసి అవినీతికి పాల్పడిన బీ.ఆర్.ఎస్. ఎమ్మెల్యేలపై సీఎం కేసీఆర్ తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహాజన సోషలిస్టు పార్టీ (ఎం.ఎస్.పీ.) సికింద్రాబాద్ కో ఆర్డినేటర్ డప్పు మల్లికార్జున్ ఆధ్వర్యంలో బౌద్ధనగర్ డివిజన్ పార్శీగుట్ట చౌరస్తాలో బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. రాజ్యాంగ నిర్మాత డా. బీ.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి నిరసన దీక్షను ప్రారంభించిన ఎం.ఎస్.పీ. జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాట్లాడుతూ.... దళితబంధులో లంచాలు తీసుకొన్న అవినీతి బీ.ఆర్.ఎస్. ఎమ్మెల్యేల పేర్లు సీఎం కేసీఆర్ బయట పెట్టకపోవడం సరికాదన్నరు. అవినీతి ఎమ్మెల్యేలపై చట్ట ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, వారిని పార్టీ నుంచి బహిష్కరించకపోవడం అంటే దళితులను ఇంకా మోసగించండి అని కేసీఆర్ పరోక్షంగా ఎమ్మెల్యేలను ప్రోత్సహించడమే అవుతుందని విమర్శించారు. అవినీతి ఎమ్మెల్యేలను శిక్షించకపోవడం సీఎం కేసీఆర్ దళిత వ్యతిరేక విధానాలకు నిదర్శనమన్నారు. మొదటి నుంచి దళితులను మోసం చేస్తున్న కేసీఆర్ దళిత ద్రోహి అని విమర్శించారు. దళిత బంధును అవినీతి బంధుగా మార్చిన కేసీఆర్ కు దళితులు తగిన బుద్ధి




చెబుతారని హెచ్చరించారు. మంద కృష్ణమాదిగ పిలుపుతో అవినీతి ఎమ్మెల్యేలను శిక్షించేంతవరకు తెలంగాణ వ్యాప్తంగా నిరవధిక నిరసనలు కొనసాగుతాయన్నారు. ఈనెల 10న జిల్లా కలెక్టరేట్ల ఎదుట మహాధర్నా నిర్వహిస్తామన్నారు. నిరసన దీక్షలో నాయకులు సూరారం సుజాత, చింతల రాజేందర్, చాగంటి యాదగిరి, వేముల నర్సింగ్, త్రినేత్ర, సురేశ్, బాబు, నరేందర్, రావుల యాదగిరి పాల్గొన్నారు.

## ది కేరళ స్టోరీ' వివాదం

◆ **హైకోర్టుకు వెళ్లాలని పిటిషనర్లకు సుప్రీం సూచన**

**న్యూఢిల్లీ,మే3:** 'ది కేరళ స్టోరీ' సినిమాలో ఓ ప్రకటనను జారీ చేసేలా ఆదేశించాలని కోరిన పిటిషనర్లకు సుప్రీంకోర్టులో ఉపశమనం దక్కలేదు. 'ఇది యథార్థ కథ కాదు, కేవలం కల్పిత కథ' అని ప్రకటనను ప్రదర్శించాలని పిటిషనర్ కోరారు. దీనిపై కేరళ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సర్వోన్నత న్యాయస్థానం బుధవారం సూచించింది. అన్ని కేసులను తానే విచారించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు తెలిపింది. పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించాలని, అవసరమైన ఉపశమనాన్ని కోరాలని తెలిపింది. ఈ విషయంపై సాధ్యమైనంత త్వరగా విచారణ జరిపే అంశాన్ని హైకోర్టు పరిశీలిస్తుందని చెప్పింది.'ది కేరళ స్టోరీ' టీజర్ విడుదలైన తర్వాత పెద్ద ఎత్తున వివాదం జరుగుతోంది. ఈ కథలోని ఓ పాత్ర మాట్లాడుతూ, కేరళలో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ 32 వేల మంది మహిళలను రిక్రూట్ చేసుకుందని, తాను వారిలో ఒకరినని చెప్పడం వివాదాస్పదమైంది. ఈ సినిమాపై నిషేధం విధించాలని కేరళ అధికార, ప్రతిపక్షాలు కోరుతున్నాయి. హిందీ సినిమా తమ రాష్ట్రంలో విడుదల కాకూడదని సీపీఎం,



కాంగ్రెస్ చెప్తున్నాయి. దీనిపై ఈ సినిమా ఎగ్జిబిటర్లు స్పందిస్తూ, ప్రేక్షకులు ఓటీటీలో చూసే అవకాశం ఉందని, అందువల్ల థియేటర్లలోనే ప్రదర్శించడం ఉత్తమమని చెప్తున్నారు. ఈ సినిమా శుక్రవారం విడుదల కాబోతోంది.

## ఓటిటి ప్లాట్‌ఫామ్ ఎక్కేసిన ఏజెంట్

అఖిల్ అక్కినేని 'ఏజెంట్' బోల్తాకొట్టింది. మొదటి ఆట నుండే సినిమా పోయింది అన్న వార్త బయటకి వచ్చేసింది. సురేందర్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ సినిమా, అనిల్ సుంకర తన ఎకె ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ మీద నిర్మించాడు. అయితే విడుదల అయిన నాలుగు రోజులకే నిర్మాత అనిల్ సుంకర ఒక సంచలన ప్రకటన చేస్తూ, ఈ సినిమాకి చాలా పెద్ద తప్పు చేసాం, అది బౌండ్ స్క్రిప్ట్ లేకుండా షూటింగ్ కి వెళ్ళటమే అంటూ ట్వీట్ చేసాడు. దీనితో అప్పటి వరకు అఖిల్ అక్కినేని ని ట్రోల్ చేస్తున్న నెటిజన్స్ ఆగిపోయారు. పాపం అఖిల్ కి ఈ సినిమా ఒక బ్రేక్



ఇస్తుంది అని అనుకుంటే, అతని ఆశలు పాపం వమ్ము అయ్యాయి. ఈ సినిమా బ్జడెట్ కూడా చాలా పెద్దగా పెట్టారు అని, సుమారు రూ.80 కోట్ల వరకు అయిందని ఒక టాక్ నడుస్తోంది. అలాగే ఈ సినిమా థియేట్రికల్ హక్కులు కూడా రూ.37 కోట్ల వరకు ఇచ్చారని, కానీ ఇప్పుడు అందులో ఎంతమంది డిస్ట్రిబ్యూటర్స్ పూర్తిగా ఇచ్చారో తెలియదని, అందుకని అది కూడా పెద్ద లాస్ అని అంటున్నారు. ఈ సినిమా మొదటి రోజు మాట్నీ నుండే పడిపోయింది. ఏదో కొంచెం హైప్ వచ్చింది కాబట్టి, మార్నింగ్ షోస్ కొంచెం చూసారు, కానీ మధ్యాహ్నం ఆట నుండి బాగా బాడ్ టాక్ వచ్చి రెవిన్యూ పడిపోయింది. రెండో రోజు నుండి అసలు ఏమీ లేదు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమాని ఓటిటి లో కూడా తొందరగానే స్ట్రీమింగ్ చేసేస్తున్నారు. సోనీ లివ్ లో మే19న స్ట్రీమింగ్ అవుతోంది. ఇది అన్ని భాషల్లోనూ స్ట్రీమింగ్ అవుతోందని తెలిసింది. విడుదల అయినా మూడు వారాల్లోపే ఇలా ఒక పెద్ద సినిమా ఓటిటి లో ప్రసారం అవడం ఆసక్తికరం.

## షూటింగ్‌లో గాయపడ్డ తమిళ హీరో విక్రమ్

### షూటింగ్‌కు విరామం ఇచ్చిన నటుడు

కోలీవుడ్ నటుడు చియాన్ విక్రమ్ గాయ పడ్డాడు. ప్రస్తుతం ఆయన పా.రంజిత్ దర్శకత్వంలో తంగళాన్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో ఓ యాక్షన్ సీన్ రిహార్సల్స్‌లో భాగంగా విక్రమ్ గాయపడ్డట్లు తెలుస్తుంది. ఈ గాయం కారణంగా విక్రమ్ పక్కటెముక విరిగిపోయినట్లు తెలుస్తుంది. దాంతో కొన్ని రోజుల పాటు విక్రమ్ షూటింగ్‌లో పాల్గొనలేడని విక్రమ్ టీమ్ తెలిపింది. ఇక కొన్ని రోజులుగా పొన్నియన్ సెల్వన్-2 ప్రమోషన్‌లలో బిజీగా ఉన్న విక్రమ్ మంగళవారమే మళ్లీ షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. ఇక అంతలోనే విక్రమ్ గాయపడటంతో



చిత్రబృందం టెన్షన్ పడుతుంది. పంతొమ్మిదవ శతాబ్దంలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, మేకింగ్ వీడియో సినిమాపై ఎక్కడలేని అంచనాలు నెలకొల్పాయి. ముఖ్యంగా ఈ సినిమాలో విక్రమ్ గెటప్ ఉత్కంఠ రేకెత్తిస్తుంది. ఈ సినిమా కోసం విక్రమ్ తన దేహాన్ని పూర్తిగా మార్చుకున్నాడు. స్టైలిష్‌కు బ్రాండ్‌లా కనిపించే విక్రమ్ డీ గ్లామరైజ్ పాత్రలో కనిపించనున్నాడు. అంతేకాకుండా ఈ మూవీ కోసం విక్రమ్ బరువు కూడా తగ్గినట్లు సమాచారం. ఇక ఇప్పటికే 80శాతం షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈసినిమా.. మరో రెండు షెడ్యూ?ల్స్‌తో టాకీ పార్ట్‌ను పూర్తిగా కంప్లీట్ చేయాలని ఎ÷-లాన్ చేసుకుంది. అంతలోనే విక్రమ్ గాయపడటంతో షూటింగ్‌కు బ్రేక్‌లు పడ్డాయి.

## నటుడు, కమెడియన్ మనోబాల కన్నుమూత

ప్రముఖ తమిళ నటుడు, కమెడియన్ మనోబాల కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా కాలేయ సమస్యతో బాధపడుతున్న ఆయన బుధవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. దీంతో సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. మనోబాల మృతి అభిమానులను దిగ్భ్రాంతికి గురి చేసింది. తెలుగులో ఆయన చివరిగా.. 'వాల్తేరు వీరయ్య' సినిమాలో నటించారు. అందులో జడ్జి పాత్రలో కనిపించారు. అంతకు ముందు ఆయన 'మహానటి' సినిమాలో



దర్శకుడు పి.పులయ్య పాత్రలో నటించారు. మనోబాల గత రెండు వారాలుగా కాలేయ సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు ఆయన కుటుంబికులు తెలిపారు. అయితే, సమస్య తీవ్రం కావడంతో ఐసీయూకు తరలించి అత్యవసర చికిత్స అందించారు. అయితే, అప్పటికే మల్టీ ఆర్గన్స్ ఫెయిల్యూర్ వల్ల ఆయన మరణించినట్లు వైద్యులు పేర్కొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com